Bhavani Publication Trust
https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు
The people's Verdict
తెలుగు జాతీయ దినపత్రిక

PRAJA TELEVISION
The People's Favour
రిపోర్టర్లు కావలెను
అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన
ప్రజా టెలివిజన్
యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622
మా యూట్యూబ్ చానల్‌ను సపోర్ట్ చేయండి
8309979541
ప్రజా టెలివిజన్
తాజా వార్తలు, అప్‌డేట్, లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 26 | సంచిక : 120 | హైదరాబాద్ | శనివారం 21 మార్చి 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-
Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR


# 6 గ్యారంటీల మోసాన్ని ఎండగడతాం




## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. గన్ పార్క్ వద్ద బీఆర్ఎస్ నిరసన

హైదరాబాద్, మార్చి 20: ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలుచేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణను ఆగంచేసిందని బీఆర్ఎస్ వర్కిం గ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఆరోపణ చేశారు. దివ్యాంగులకు బాకీ పడ్డ రూ. 54,000 ఎక్కడ అని నిలదీశారు. నిరుద్యోగులకు హామీ ఇచ్చిన రెండు లక్షల ఉద్యోగాలు ఎక్కడ? నిరుద్యోగ భృతి ఏమైంది? అంటూ ప్రశ్నించారు. శుక్రవారం గన్ పార్క్ వద్ద కేటీఆర్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్‌రావు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు కలిసి కాంగ్రెస్ ప్రభుత్వ హామీల వైఫల్యంపై ప్లకార్డులతో నిరసన చేపట్టారు. కాంగ్రెస్ ఇచ్చిన బాకీ కార్డులు ప్రదర్శిస్తూ ప్రజలను మోసం చేసిన విధానాన్ని బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు ఎండగట్టారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ... ఆటో డ్రైవర్లకు ఇస్తామని చెప్పిన రూ. 24,000లో, సంవత్సరానికి రూ. 12,000 చొప్పున రెండు సంవత్సరాలుగా బాకీ ఉందని విమర్శించారు. వృద్ధులకు ఇవ్వాల్సిన నెలకు రూ. 4,000 చొప్పున మొత్తం రూ. 54,000 బాకీ ఎక్కడ అని ప్రశ్నించారు. పేదింటి ఆడబిడ్డలకు ఇస్తామని చెప్పిన తులం బంగారం ఏమైందని నిలదీశారు. తెలంగాణ రాష్ట్ర సంపాదనను దోచుకుంటూ రాష్ట్ర ప్రజలను గాలికి వదిలేసిందని కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. మేము అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి, 'అభయహస్తం' మేనిఫెస్టోతో ప్రజల ను నమ్మబలికి ఓట్లు దక్కించుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం, ఇవాళ

- మిగతా 2వ పేజీలో



## గ్యారంటీలకు ఘోరీ

### సీఎం, డిప్యూటీ సీఎంలపై హరీశ్‌రావు ఫైర్

- ఇది ప్రజలను నిరాశపరిచే బడ్జెట్
- వృద్ధాప్య, దివ్యాంగుల పింఛన్ల పెంపు ఊసే లేదు
- మహిళలకు ఇస్తామన్న రూ.2,500, నిరుద్యోగ భృతి
- రూ.4 వేల ప్రస్తావనే లేదు
- క్యూర్, ప్యూర్, రేర్ కాదు..
- చోర్, గోల్ మాల్ మోడల్ అన్న బీఆర్ఎస్ నేత

-2లో



## నిధుల బలం..

# అభివృద్ధి కలం

## మొత్తం బడ్జెట్ 3,24,234 కోట్లు

- లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చాం..
- తెలంగాణ బ్రాండ్‌పై నమ్మకం కల్పించాం
- 2026--27 బడ్జెట్ ప్రసంగంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూనే ప్రజలకిచ్చిన హామీలు నెరవేరుస్తాం
- ప్రతి పౌరుడికి సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయమే సర్కారు లక్ష్యం

### ప్రధాన పథకాలకు కేటాయింపులు (రూ.కోట్లలో)

| | | | |
|---|---|---|---|
| ఆరు గ్యారంటీలు | 50,712 | పురపాలన | 17,907 |
| పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి | 33,688 | వైద్యం, ఆరోగ్యం | 13,679 |
| విద్య | 26,674 | రాజీవ్ యువ వికాసం | 5,800 |
| వ్యవసాయం | 23,179 | కల్యాణలక్ష్మి/షాదీ ముబారక్ | 3,683 |
| సాగునీరు | 22,615.40 | రీజనల్ రింగ్‌రోడ్డు | 1,525 |

**హైదరాబాద్, మార్చి 20 (ప్రజాతీర్పు):** 'ధీరోదాత్తుడు ఎన్నడూ అవరోధాలకు బెదరడు. అవరోధాలనే అవకాశాలుగా మలచుకుని ముందుకు సాగుతాడు. ఇప్పుడు రాష్ట్రంలో మా ప్రభుత్వం అదే చేస్తోంది. ప్రగతిలో రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలపాలనే లక్ష్యం పెట్టుకున్నాం. అందుకే రూ.లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించి అంతర్జాతీయంగా తెలంగాణ బ్రాండ్‌పై నమ్మకం కలిగించాం. ఇక పురోగతిలో మా మార్కు చూపుతాం. గత రెండున్నరేళ్లుగా ఈ బాటలోనే సాగుతున్నాం. గత ప్రభుత్వం

- మిగతా 2వ పేజీలో



## వచ్చే ఏడాది అప్పులు

# 82 వేల కోట్లు

- ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 10నెలల్లో రుణాలు 69వేల కోట్లు
- మొత్తం రాష్ట్ర ప్రభుత్వ అప్పు 8.64 లక్షల కోట్లు

-2లో



# పెట్రో ధరల మోత

- షాకిచ్చిన చమురు కంపెనీలు
- ప్రీమియం పెట్రోల్ రూ. 2.35,
- ఇండస్ట్రియల్ డీజిల్ రూ.22 పెంపు
- రెగ్యులర్ పెట్రోల్, డీజిల్ ధరలు యథాతథం
- పశ్చిమాసియాలో యుద్ధం ఎఫెక్ట్

న్యూఢిల్లీ, మార్చి 20: మధ్యప్రాచ్యం లో కొనసాగుతున్న సంక్షోభం, హోర్ము జ్ జలసంధిలో ఇంధన నౌకల హోల్ట్.. అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధర బ్యారెల్‌కు 100 డాలర్లను దాటిన నేపథ్యంలో పెట్రోలియం కంపెనీలు ప్రీమియం పెట్రోల్ ధరను రూ. 2 నుంచి 2.35 వరకు పెంచాయి. అదనం గా ఇండస్ట్రియల్ డీజిల్ ధరను లీటరుకు రూ.22 పెంచారు. ధర పెరిగిన తర్వాత ఇండస్ట్రియల్ డీజిల్ రూ. 87.57 నుంచి రూ. 109.59కి చేరింది. ఈ పెరిగిన

- మిగతా 2వ పేజీలో



## యుద్ధం ఎఫెక్ట్..

# చమురు 180 డాలర్లు!?

- గ్యాస్ ధరలపైనా భారీప్రభావం
- ఏప్రిల్ తర్వాత కూడా నౌకలను హోర్ముజ్ అడ్డుకుంటే పరిస్థితులు మరింత తారుమారు
- సౌదీ అరేబియా అంచనా

దోహ, మార్చి 20: పశ్చిమాసియా ఘర్షణల్లో ఇంధన క్షేత్రాలు టార్గెట్ అవుతున్నా యి. ఇరాన్ సౌదీ అరేబియా, ఖతార్, కువైట్‌లోని ప్రధాన ఇంధన కేంద్రాలపై దాడి చేసింది. హోర్ముజ్ జలసంధిలో అంతరాయాలతో ఇప్పటికే నెలకొన్న చమురు భయాలకు ఈ దాడులు ఆజ్యం పోస్తున్నాయి. దీంతో మంటలు చెలరేగి చమురు ధరలు భారీగా పెరిగాయి. యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర 60% పైగా పెరిగింది. జలసంధిలో నౌకల రాకపోకలను ఏప్రిల్ తర్వాత కూడా ఇలానే అడ్డుకుంటే. చమురు ధర ఒక బ్యారెల్ 180 డాలర్ల వరకు పెరగొచ్చని సౌదీ అరేబియా

- మిగతా 2వ పేజీలో

## రేషన్‌కార్డు ఉంటేనే

# కుటుంబ బీమా



### మూసీ ప్రక్షాళన తప్ప ప్రత్యామ్నాయం లేదు

- దేశస్థాయి ప్రమాణాలతో 10o2 పద్ధతిలో విద్యా విధానం
- మండల, జిల్లా పరిషత్ ఎన్నికలు యథాతథమే
- మండలాలు, జిల్లాల పునర్వ్యవస్థీకరణ ఇప్పట్లో లేదు
- అజహరుద్దీన్, కోదండ ఎమ్మెల్సీ ఫైల్ గవర్నర్ పరిశీలనలో
- చట్ట ప్రకారమే ఫార్ములా-ఈ, ఫోన్ ట్యాపింగ్ విచారణ
- రూ. 3.47 లక్షల కోట్లు అప్పులు తెచ్చాను..
- అందులో రూ. 3.30 లక్షల కోట్లు అప్పులు కట్టేందుకే
- మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి

-2లో



# ఎక్కడున్నా వదలం!

## ప్రపంచంలోని ఏ ప్రాంతమూ మీకు సురక్షితం కాదు

- శత్రువులకు ఇరాన్ హెచ్చరిక
- గల్ఫ్‌లోని చమురు క్షేత్రాలపై మరిన్ని దాడులు
- కువైట్‌లోని రెండు రిఫైనరీల్లో భారీగా మంటలు
- పేలుళ్లతో దద్దరిల్లిన దుబాయ్, బహ్రెయిన్
- గల్ఫ్‌కు మరో మూడు అమెరికా యుద్ధ నౌకలు
- భూతల దాడుల దిశగా సంకేతాలు

-2లో

# ఎక్కడున్నా వదలం!

## ప్రపంచంలోని ఏ ప్రాంతమూ మీకు సురక్షితం కాదు

### శత్రువులకు ఇరాన్ హెచ్చరిక

దుబాయ్: యుద్ధం చినికి చినికి గాలివానగా మారుతోంది. ఇజ్రాయెల్--అమెరికా రాజేసిన యుద్ధ జ్వాలలను ప్రపంచమంతటికీ విస్తరించేందుకు ఇరాన్ ప్రయతి?నస్తోంది. శుక్రవారం ఆ దిశగా స్పష్టమైన సంకేతాలిచి?చంది. ప్రపంచవ్యాప్తంగా పర్యాటక ప్రాంతాలు, ప్రఖ్యాత విడిది కేంద్రాలన్నింటినీ ఇకపై దాడులకు లక్ష్యంగా చేసుకుంటామంటూ తీవ్ర హెచ్చరికలు జారీచేసింది.

"పార్కులు, విడిది, పర్యాటక కేంద్రాల వంటివేవీ మా శత్రువులకు ఇకపై సురక్షితం కాదు. ప్రపంచవ్యాప్తంగా వాటన్నింటినీ లక్ష్యాలుగా చేసుకుంటాం" అని ఇరాన్ సైనిక ఉన్నతాధికారి అబుల్ ఫజల్ షెకార్చీ స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో దుబాయ్ తదితర గల్ఫ్ ప్రాంతాల్లోని ప్రపంచ ప్రఖ్యాత పర్యాటక కేంద్రాలపై దాడులు తప్పవన్న ఆందోళన వ్యక్తమవుతోంది. మరోవైపు రంజాన్ పర్వదినం సందర్భంగా కూడా ఇరాన్ నెమ్మదించలేదు. గల్ఫ్ దేశాల్లోని చమురు క్షేత్రాలపై దాడుల తీవ్రతను మరింతగా పెంచింది. కువైట్‌లో రెండు రిఫైనరీలపై డ్రోన్ దాడులకు దిగింది. దాంతో రోజుకు ఏకంగా 7.3 లక్షల బ్యారెళ్ల చమురు శుద్ధి చేసే మినా అల్ అహ్మదీ రిఫైనరీలో పలు యూనిట్లు మంటల్లో చిక్కాయి. వాటిని ఆర్పేందుకు సిబ్బంది తీవ్రంగా శ్రమిస్తున్నారు. కువైట్‌లోని మైనా అబ్దుల్లా చమురు క్షేత్రం కూడా దాడులకు గురైంది. ఈ రెండు క్షేత్రాలపై గురువారం కూడా ఇరాన్ దాడులు చేయడం తెలిసిందే. సౌదీ అరేబియా, బహ్రెయిన్, దుబాయ్‌ల్లో కూడా భారీ బాంబుల మోతలతో దద్దరిల్లిపోయాయి. ఈ నేపథ్యంలో తన గడ్డపై ఉన్న ఇరాన్ సంస్థలన్నింటినీ మూసేయాలని దుబాయ్ నిర్ణయించుకుంది. ఇజ్రాయెల్‌లో హైఫాలో ఉన్న అతి పెద్ద చమురు శుద్ధి కేంద్రంపై కూడా ఇరాన్ భారీగా దాడులు చేసింది. దాంతో అక్కడ భారీగా మంటలు చెలరేగాయి. ఇందుకు సంబంధించిన వీడియోలు వైరల్‌గా మారాయి. జెరూసలేం, టెల్ అవీవ్‌తో పాటు దేశవ్యాప్తంగా దాడులు కొనసాగాయి.బాలిస్టిక్ క్షిపణి తయారీ సామర్థ్యాన్ని కోల్పోయానన్న ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ప్రకటనను ఇరాన్ ఖండించింది. ఇప్పటికీ భారీ సంఖ్యలో క్షిపణులను తయారు చేస్తున్నట్టు స్పష్టం చేసింది. గురువారం తన గగనతలంలో అమెరికాకు చెందిన ఎఫ్--35 యుద్ధ విమానంపై చేసిన దాడికి సంబంధించి వీడియో క్లిప్పింగ్‌ను కూడా విడుదల చేసింది. ఈ అత్యాధునిక స్టెల్త్ ఫైటర్ జెట్లు దాడికి గురికావడం వాటి చరిత్రలో ఇదే తొలిసారి కావడం విశేషం!

### ఇరాన్‌పై బాంబుల వర్షం

పర్షియా నూతన సంవత్సరం 'నౌరోజ్' నాడు ఇరాన్‌పై ఇజ్రాయెల్ ముమ్మర దాడులు కొనసాగాయి. రాజధాని టెహ్రాన్‌తో పాటు పలు దేశవ్యాప్తంగా నగరాలు పేలుళ్లతో దద్దరిల్లిపోయాయి. టెహ్రాన్‌లోని బసీజ్ గ్రూప్ ప్రధాన కార్యాలయంపైనా బాంబుల వర్షం కురిపించింది. ఇరాన్‌లోని సౌత్ పార్స్ సహజవాయు క్షేత్రంపై ఇక దాడులు చేయబోమని నెతన్యాహు ప్రకటించారు. గల్ఫ్‌కు మరో మూడు యుద్ధ నౌకలను తరలించాలని అమెరికా నిర్ణయించింది. ఇజ్రాయెల్ తన దాడులను లెబనాన్‌తో పాటు సిరియాకూ విస్తరించింది. స్వెయ్‌డాతో పాటు దేశవ్యాప్తంగా పేలుళ్లు జరిగినట్టు సిరియా ప్రభుత్వ వార్తా సంస్థ వెల్లడించింది. అక్కడి డ్రౌజ్ మైనారిటీలను కాపాడేందుకే ఈ చర్యకు దిగినట్టు ఇజ్రాయెల్ పేర్కొంది.

### హోర్ముజ్ సుంకం!

రూ.18 కోట్లు చెల్లించిన ఓ నౌక ముందుగా ప్రకటించినట్టుగానే హోర్ముజ్ జలసంధిని దాటేందుకు నౌకల నుంచి ఇరాన్ సుంకం వసూళ్లు ప్రారంభించింది. ఇందుకోసం ఒక చమురు నౌక రూ.18 కోట్ల పై చిలుకు మొత్తం చెల్లించినట్టు లాయిడ్స్ లిస్ట్ శుక్రవారం వెల్లడించింది. అంతేగాక హోర్ముజ్ గుండా తాను అనుమతించిన నౌకల రవాణాకు పకడ్బందీగా నమోదు వ్యవస్థను కూడా రివల్యూషనరీ గార్డ్ ప్రకటించింది.

## చమురు 180 డాలర్లు!?

(మొదటి పేజీ తరువాయి)

అంచనా వేస్తోంది. ఈ మేరకు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఫిబ్రవరి 28న ఇరాన్, ఇజ్రాయెల్--అమెరికా మధ్య యుద్ధం మొదలైన, నేటికి 21 రోజులకు చేరింది. యుద్ధానికి ముందు బ్రెంట్ క్రూడ్ ఒక బ్యారెల్‌కు 70 డాలర్లుగా ఉంది. తాజా గా ఒక దశలో అది 119 డాలర్లకు చేరుకుంది. ఈ పరిణామాలపై సౌదీ విదేశీ వ్యవహారాల నిపుణుడు ఉమర్ కరీం మాట్లాడు తూ.. 'ఎర్ర సముద్రంలోని టెర్మినళ్లపై దాడి జరిగితే.. రవాణాకు అడ్డంకి ఏర్పడితే.. ముడిచమురు ధర 150 డాలర్లకు పెరగడం అసా ధ్యమేమీ కాకపోవచ్చు అని పేర్కొన్నారు. హోర్ముజ్ ఎఫెక్ట్‌తో గల్ఫ్ దేశాలు కొత్త మా ర్గాలపై దృష్టిపెడుతోన్న సంగతి తెలిసిందే. ఈక్రమంలో సౌదీ అరేబియా ఎర్ర సము ద్రం మీదుగా చమురు ఎగుమతులను పెం చింది. అక్కడి యాన్బు పోర్టు సమీపంలోని అరామ్కో రిఫైనరీపై డ్రోన్ దాడి చేసిన సంగ తి తెలిసిందే. ఇప్పటికే హోర్ముజ్ అంతరాయాలు కొనసాగుతుండగా.. ఎర్రసముద్రం టెర్మినళ్ల పైనా దాడులు కొనసాగితే సంక్షో భం మరింత ముదరొచ్చనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఖతర్‌లో ఉన్న ప్రపంచంలోనే అతి పెద్ద గ్యాస్ క్షేత్రం రస్ లఫాన్‌పై ఇరాన్ దాడి చేసిన సంగతి తెలిసిందే. దీని మరమ్మతులకు సుదీర్ఘ సమయం పట్టే అవకాశం ఉందని పారిస్‌లోని గ్లోబల్ ఎనర్జీ పా లసీ కేంద్ర పరిశోధకురాలు అన్నె సోఫీ అంచనా వేశారు. 'నష్ట ప్రభావం ఏ స్థాయి లో ఉందో ఇంకా మనకు తెలియదు. కానీ ఇతర ఎల్ఎన్ కేంద్రాల్లో గతంలో జరిగిన ఘటనలను బట్టి చూస్తే.. దానిని సాధారణస్థితికి తీసుకురావడానికి నెలల సమయం పట్టొచ్చు. దీంతో గ్యాస్ ధరలపై ప్రభావం భారీగా ఉండొచ్చు అని పేర్కొన్నారు.

## 6 గ్యారంటీల మోసాన్ని ఎండగడతాం

(మొదటి పేజీ తరువాయి)

మూడో బడ్జెట్ ప్రవేశపెడుతున్నప్పటికీ ఆ హామీలకు చట్టబద్ధత కల్పించకుండా, నిధులు కేటాయించ కుండా ప్రజలను వంచిస్తోంది. ఈ మోసాన్ని నిలదీయడానికే అమరవీరుల స్తూపం సాక్షిగా ఈ నిరసన చేపట్టామని అన్నారు. జేమ్స్ బాండ్ల మాదిరిగా బాండ్ పేపర్లు రాసిచ్చి, 100 రోజుల్లో హామీలు అమలు చేస్తామని చెప్పి ప్రజలను మోసం చేశారు. ఇప్పుడు మూడో బడ్జెట్లో కూడా 'గ్యారెంటీ' అన్న మాట లేకుండా, 'డిక్లరేషన్' అన్న మాట లేకుండా ప్రతి వర్గాన్ని వంచిస్తున్నా రు అని కేటీఆర్ విమర్శించారు. ప్రభుత్వంపై పలు కీలక అంశాలపై కేటీఆర్ ప్రశ్నలు లేవనెత్తారు. బలహీన వర్గాలకు లక్ష కోట్ల బడ్జెట్ ఇస్తామని చెప్పి, మూడు బడ్జెట్లు కలిపినా 20 వేల కోట్లకు మించకుండా కేటాయించడాన్ని ప్రశ్నించారు. వృద్ధులు, వితంతువులు ఎదురు చూస్తున్న రూ. 4,000 పెన్షన్ ఎప్పుడు ఇస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. మహిళలకు 18 ఏళ్లు నిండిన కోటి 58 లక్షల మందికి ఇస్తామని చెప్పిన రూ. 2,500 మహాలక్ష్మి పథకం ఏమైందని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 5 లక్షల దివ్యాంగులకు రూ.6,000 పెన్షన్ హామీ అమలు చేయాలన్నారు. రైతులకు రైతు భరోసా పేరుతో రూ. 15,000 ఇస్తామని చెప్పి, ఇప్పటికే ఉన్న రైతుబంధునే అమలు చేయడంలో విఫలమయ్యారని విమర్శించారు.

## వచ్చే ఏడాది అప్పులు 82 వేల కోట్లు

హైదరాబాద్, మార్చి 20 : వచ్చే ఆర్థిక సంవత్సరం (2026-27)లో రూ.82 వేల కోట్ల రుణాలు తీసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ సంగతి అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ ప్రతిపాదనల్లో శుక్రవారం ఈ సంగతి వెల్లడించింది. ప్రస్తుత (2025-2026) ఆర్థిక సంవత్సరంలో ఎఫ్ఆర్‌బీఎం పరిమితులకు లోబడి బహిరంగ మార్కెట్ నుంచి రూ.64,539 కోట్ల రుణాలు తీసుకుంటామని ప్రతిపాదించిన రాష్ట్ర సర్కారు... గత జనవరికల్లా తీసుకున్న నికర అప్పు రూ.69,148 కోట్లు. మిగతా రెండు (ఫిబ్రవరి, మార్చి) నెలల అప్పులూ కలిస్తే రూ.73 వేల కోట్ల మార్కును దాటనుండటంతో తాజా సవరించిన బడ్జెట్ ప్రతిపాదనల్లో అప్పు అంచనాలను సర్కారు రూ.67,539 కోట్లకు పెంచింది. అయితే, రాష్ట్ర ప్రభుత్వ అప్పులతో రాష్ట్ర స్థూల దేశీయోత్పత్తి (జీఎ?సడీపీ)లో రుణాల వాటా 29 శాతం దాటనుంది. ఎఫ్ఆర్‌బీఎం పరిమితుల ప్రకారం జీఎ?సడీపీలో రుణాలు 25 శాతానికి మించకూడదు. వివిధ ప్రభుత్వ పథకాలు, మూలధన వ్యయం పెరిగిపోవడంతో అప్పు చేయక తప్పడం లేదని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ఈసారి ఏకంగా మూలధన వ్యయమే రూ.47 వేల కోట్లుగా ప్రతిపాదించడంతో రుణాల ఆవశ్యకత ఏర్పడుతుందని చెబుతున్నాయి.

# అభివృద్ధి కలం

(మొదటి పేజీ తరువాయి)

చేసిన ఆర్థిక, వ్యవస్థల విధ్వంసాన్ని సరిచేస్తూ, పాత అప్పులను, వాటికి వడ్డీలను కట్టుకుంటూనే పాలనను గాడిలో పెడుతున్నాం. ఆర్థిక క్రమశిక్షణను పాటిస్తూనే ప్రజలకిచి?చన హామీలను నెరవేర్చేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నాం..' అని రాష్ట్ర ఆర్థిక శాఖను పర్యవేక్షిస్తున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. 'ప్రతి పౌరుడికి సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం అందించడమే మా లక్ష్యం. మేము పాలకులం కాదు.. ప్రజలకు సేవకులం. ప్రజలు మాకు అప్పగించిన ఈ అధికారాన్ని ఒక బాధ్యతగా భావించి, ప్రజా సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్రాన్ని ప్రగతి పథంలో తీసుకుపోతున్నాం. రైతు సంక్షేమం, మహిళల సాధికారత, యువతకు ఉపాధి అవకాశాలు, నైపుణ్యాలతో కూడిన నాణ్యమైన విద్య, ఆరోగ్యం, విద్యార్థులకు పౌష్టికాహారం, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ, రాష్ట్రాన్ని సుస్థిరమైన అభివృద్ధి వైపు నడిపించేదిగా 2026--27 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్‌ను రూపొందించాం..' అని పేర్కొన్నారు. శుక్రవారం అసెంబ్లీలో 2026--27 ఆర్థిక సంవత్సరానికి రూ.3,24,234 కోట్ల బడ్జెట్‌ను డిప్యూటీ సీఎం ప్రతిపాదించారు. రెవెన్యూ వ్యయం రూ.2,34,406 కోట్లు, మూలధన వ్యయం రూ.47,267 కోట్లుగా చూపించారు. ఈ సందర్భంగా ఆయన దాదాపు రెండు గంటల పాటు ప్రసంగించారు. ముఖ్యాంశాలు ఉప ముఖ్యమంత్రి మాటల్లోనే..

### పన్నుల సొమ్ము ప్రజల అభ్యున్నతికే..

వరసగా నాలుగోసారి బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశం కల్పించిన ప్రజలకు ధన్యవాదాలు. మేం ప్రజలిక్చిన హామీలను, ప్రజలు మాపై పెట్టుకున్న ఆశలను ఈ రెండున్నరేళ్ల పాలనలో సంతృవి?కరమైన స్థాయిలో నెరవేరుస్తూ వస్తున్నాం. పన్నుల రూపంలో వచి?చన సొమ్మును, తిరిగి ప్రజల అభ్యున్నతి కోసమే వెచి?చస్తున్నాం. ప్రతి పైసకు మేం కాపలాదారుగా ఉంటున్నాం. రాజ్యాంగ విలువలకు కట్టుబడి, పారదర్శకతతో పాలన సాగిస్తున్నాం. రాష్ట్రాన్ని దేశానికే తలమానికంగా నిలబెడుతున్నాం. సుస్థిర రాజకీయ వ్యవస్థ, పటిష్ట ప్రణాళిక, దూరదృష్టి, ప్రజలకు మేలు చేయాలనే పట్టుదల మమ్మల్ని నడిపిస్తున్నాయి. బడ్జెట్ అంటే సంఖ్యల చుట్టూ తిరిగే అంకెలు కాదు, ప్రజల చుట్టూ తిరిగే సంఖ్యలు. ప్రజల జీవన స్థితిగతుల మార్పునకు దోహదపడే లెక్కలు. ప్రజల ఆశలు, ఆశయాలను నిజం చేసే సంకల్ప పత్రమే ఈ బడ్జెట్. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి అద్దం పట్టేలా దీన్ని రూపొందించాం.

### దేశానికి బలమైన గ్రోత్ ఇంజిన్‌గా తెలంగాణ

2025--6 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి ప్రస్తుత ధరల ప్రకారం రూ.17,82,198 కోట్లు. గత ఏడాదితో పోలిస్తే వృద్ధిరేటు 10.7 శాతంగా నమోదైంది. ఇదే సమయంలో దేశ జీడీపీ రూ.3,57,13,886 కోట్లుగా, వృద్ధిరేటు 8 శాతంగా ఉంది. తెలంగాణ వృద్ధి రేటు దేశ సగటు వృద్ధి రేటు కంటే 2.7 శాతం ఎక్కువగా ఉంది. దేశ జీడీపీలో రాష్ట్ర జీడీపీ 5 శాతం వాటా కలిగి దేశానికి ఒక బలమైన గ్రోత్ ఇంజిన్‌గా తెలంగాణ నిలుస్తోంది.

### గణనీయంగా పెరిగిన తలసరి ఆదాయం

రాష్ట్ర తలసరి ఆదాయం గణనీయంగా పెరిగింది. 2025--26 ఆర్థిక సంవత్సరంలో ప్రస్తుత ధరల ప్రకారం రాష్ట్ర తలసరి ఆదాయం రూ.4,18,931 కాగా, వృద్ధి రేటు 10.2 శాతం. అదే సమయంలో దేశ తలసరి ఆదాయం రూ.2,19,575 కాగా వృద్ధిరేటు కేవలం 6.9 శాతం. దేశ తలసరి ఆదాయంతో పోల్చితే తెలంగాణ తలసరి ఆదాయం 1.9 రెట్లు ఎక్కువ.

ప్రస్తుతం 200 బిలియన్ డాలర్లుగా ఉన్న ఆర్థిక వ్యవస్థను 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే ప్రణాళికలను రూపొందిస్తున్నాం.

### మరిన్ని కేంద్ర నిధులకు కృషి

2014--15 నుంచి 2023--24 వరకు కేంద్ర ప్రాయోజిత పథకాల కింద బకాయి ఉన్న రూ.3 వేల కోట్లను విడుదల చేశాం. రాష్ట్ర అభివృద్ధి కోసం సహకార, సమాఖ్య వాద స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వంతో సత్సంబంధాలు కొనసాగిస్తున్నాం. 2021--22లో రాష్ట్రానికి కేంద్ర ప్రాయోజిత పథకాల ద్వారా రూ.4,826 కోట్లు రాగా, మా ప్రభుత్వం ఈ ఆర్థిక సంవత్సరం ఇప్పటిదాకా రూ.7.72 వేల కోట్లను సాధించింది. ఇదే ఒరవడిని కొనసాగిస్తూ మరిన్ని నిధులను సాధించడానికి చిత్తశుద్ధితో ప్రయత్నిస్తుంది.

### గత ప్రభుత్వ అప్పులతో తీవ్ర భారం

గత ప్రభుత్వ హయాంలో పరిమితులకు మించి చేసిన అప్పుల కారణంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై తీవ్ర భారం పడింది. ఈ తప్పిదాన్ని సరిదిద్దేందుకు గత ప్రభుత్వం అధిక వడ్డీకి తెచ్చిన రూ.25,612 కోట్ల రుణాలను తక్కువ వడ్డీకి మా ప్రభుత్వం పునర్వ్యవస్థీకరించింది. రుణ చెల్లింపుల వ్యవధిని పెంచి, అసలు చెల్లించాల్సిన కాలాన్ని 20--39 సంవత్సరాలకు పొడిగించింది. ఈ రుణ పునర్వ్యవస్థీకరణ ద్వారా 2025--26 నుంచి 2031--32 దాకా చెల్లించాల్సిన రూ.34.58 వేల కోట్ల రుణం రూ.11.915 వేల కోట్లకు తగ్గింది. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్--2025 ప్రధాన రంగాలలో ప్రపంచ స్థాయి పెట్టుబడులను ఆకర్షించడానికి ఒక ముఖ్య వేదికగా నిలిచింది. దీని ద్వారా దాదాపు రూ. 5.75 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు జరిగాయి. దావోస్ వేదికగా ఆవిష్కరించిన 'నెక్స్ట్ జెన్ లైఫ్ సైన్సెస్ పాలసీ 2026--2030 వల్ల రూ.73,360 కోట్ల పెట్టుబడులను ఆకర్షించాం. సింగపూర్, వియత్నాంకు చెందిన సంస్థల నుంచి మొత్తం రూ.1.3 లక్షల కోట్ల పెట్టుబడులు రానున్నాయి.

### వ్యవసాయానికి ప్రాధాన్యం...

దేశానికి అన్నం పెడుతున్న రైతు సంక్షేమానికి ప్రథమ ప్రాధాన్యమిస్తున్నాం. రైతులకు ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహంతో వ్యవసాయ దిగుబడులలో రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో నిలిచింది. ఈ బడ్జెట్‌లో వ్యవసాయం, రైతు సంక్షేమానికి రూ.23,179 కోట్లు ప్రతిపాదించాం.

ఉచిత బస్సు పథకం ద్వారా రాష్ట్రంలో మహిళలు రూ.9,222 కోట్లు ఆదా చేసుకున్నారు. రూ.500కే గ్యాస్ సిలిండర్ ద్వారా రూ.752 కోట్ల మేర మహిళలకు ఆదా అయింది. గృహజ్యోతి పథకం ద్వారా ఇప్పటివరకు 10.97 కోట్ల సున్నా బిల్లులు జారీ అయ్యాయి. ఫలితంగా రూ.3,954 కోట్లను ప్రభుత్వం విద్యుత్ సంస్థలకు చెల్లించింది.

### హైదరాబాద్ సమ్మిళిత, సమాన అభివృద్ధి

హైదరాబాద్ అభివృద్ధికి ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటోంది. ఔటర్ అవతల, లోపల ఉన్న 20 మున్సిపాలిటీలను, 7 కార్పొరేషన్లను విలీనం చేస్తూ 3 కార్పొరేషన్లుగా మార్చి సమ్మిళిత, సమాన అభివృద్ధికి చర్యలు తీసుకోనున్నాం. 30 వేల ఎకరాలలో భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మించి దానిని ఆంధ్రప్రదేశ్‌లోని మచిలీపట్నం పోర్టుకు అనుసంధానించేలా కొత్త జాతీయ రహదారిని ప్రతిపాదించాం. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తిని తయారు చేయడం కోసం ఇక్కడ స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశాం. రాష్ట్రంలో గత రెండున్నరేళ్లలో 67,763 మంది నిరుద్యోగులకు ఉద్యోగ నియామక పత్రాలు అందించాం. దేశంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న నైపుణ్య ఆధారిత బ్లూ కాలర్ ఉద్యోగ అవకాశాలకు అవసరమైన మానవ వనరులను అందించడంలో రాష్ట్రాన్ని యావత్ ప్రపంచానికే ఆదర్శంగా తీర్చిదిద్దాలని భావిస్తున్నాం.

### సంపద సృష్టించి ప్రజలకు పంచడమే మా విధానం

అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఏమాత్రం నిధుల కొరత రాకుండా సమతుల్యంగా బడ్జెట్‌ను రూపొందించాం. పన్నులతో సామాన్యుడిపై భారం మోపకుండా, ఉన్న వనరులను సదీ?వనియోగం చేస్తూ, కొత్త సంపదను సృష్టించి, దానిని ప్రజలకు పంచడమే మా ప్రజా ప్రభుత్వ ఆర్థిక విధానం.'పేదవాడి కన్నీరు తుడిచిన నాడే నిజమైన అభివృద్ధి..' అన్న మహాత్మాగాంధీ మాటలను స్ఫూర్తిగా తీసుకుని పదేళ్ల విధ్వంసాన్ని సరిదిద్దేందుకు పునాది ఈ బడ్జెట్.

# రేషన్‌కార్డు ఉంటేనే బీమా

హైదరాబాద్: 'కేసీఆర్ అసెంబ్లీకి ఎందుకు రావడం లేదో నాకెలా తెలుస్తుంది. కొడుకు, కూతురు, అల్లుడు కలిసి గృహ నిర్బంధం చేశారేమో.. బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు అసెంబ్లీకి చెవుల్లో పువ్వులు పెట్టుకొని రావడం కాదు. వారిని వంగోబెట్టి వీపు మీద బండపెట్టాలి. ఊళ్లలో తప్పులు చేసినోళ్లకు బంజరుదొడ్డి కాడ అట్లనే చేసేవారు'అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీలో ఏ పదవిని ఎవరైనా అడగొచ్చని, మల్లికార్జునఖర్గే బ్లాక్ ప్రెసిడెంట్ నుంచి ఏఐసీసీ ప్రెసిడెంట్‌కు ఎదిగారని గుర్తు చేశారు. చిన్న పిల్లలను పెద్దయ్యాక ఏమవుతావని అడిగితే ఐఏఎస్, ఐపీఎస్ అవుతానని చెబుతారని, అలాగే తాను సీఎంగా ఉన్నాను కాబట్టి, మళ్లీ వచ్చేసారి కూడా తానే సీఎంనని చెప్పినట్టు తెలిపారు. ఎన్నికలు పూర్తయిన తర్వాత సీఎల్పీ సమావేశంలో మెజారిటీ ఎమ్మెల్యేల అభిప్రాయం మేరకే సీఎంను ఎన్నుకుంటారని స్పష్టం చేశారు. శుక్రవారం శాసనమండలి కమిటీ హాల్‌లో ఆయన మీడియాతో 'చిట్‌చాట్'చేశారు. సీఎం వ్యాఖ్యల్లోని ముఖ్యాంశాలు ఆయన మాటల్లోనే....

పనోడిలా కేంద్రం నుంచి నిధులు తెప్పిస్తున్నా..: సీఎంగా కేంద్రం నుంచి నిధులు తేవడం కూడా ఓ పనే. నేను పాలకుడిని కాదు. సేవకుడిని. ప్రజలు ఐదేళ్ల కోసం ఓ పనోణ్ణి పెట్టుకున్నారు. గతంలో బాగా పనిచేస్తాడని పెట్టుకున్నాయన ఫాంహౌస్‌ల పడుకున్నందుకు ఆయన్ను మార్చారు. ఢిల్లీలో సీఎంకు కేంద్ర ప్రభుత్వం బంగ్లా ఎందుకిస్తుంది? గతంలో ఢిల్లీకి వెళ్లి రావాల్సిన నిధులు కూడా తెచ్చుకోలేదు. ఇప్పుడు అందుకు భిన్నంగా కేంద్ర ప్రాయోజిత పథకాల మీద దృష్టి పెట్టి సాధించుకుంటున్నాం. డీపీఆర్ సబి?మట్ చేస్తే కేంద్రం 25 శాతం నిధులు ఇస్తది. మూసీకి కేంద్రం ఆమోదం తెలపలేదని ఎవరన్నారు? కేంద్రం ఆమోదం తెలిపితేనే మూసీనది ప్రక్షాళనకు ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంక్ రుణానికి ఒప్పుకుంది. మూసీ ప్రక్షాళన ఆగదు: మూసీనది ప్రక్షాళన ఆగదు. మూసీ బఫర్‌జోన్‌లో అటు ఇటు 50 మీటర్ల చొప్పున తీసుకొని అభివృద్ధి చేయాలి. 55 కిలోమీటర్ల మూసీ ప్రక్షాళన ప్రాజెక్టులో డిసెంబర్ 2024లో కన్సల్టెన్సీని అపాయింట్ చేస్తే 21 కిలోమీటర్లకు సంబంధించి లంగర్‌హౌస్ వరకు డీపీఆర్ రిపోర్టు ఇచ్చింది. అభివృద్ధి చేసే క్రమంలో ప్రజలకు జరిగే నష్టాన్ని ఎలా పూడ్చాలనేది చూడాలి. ఈ విషయంలో సూచనలు, సలహాలు ఇవ్వమని అడిగినం. పబ్లిక్ డొమైన్‌లో పెట్టినం.

### రేషన్‌కార్డు ఉంటేనే...

రాష్ట్రంలోని 1.15 కోట్ల కుటుంబాలకు బీమా కల్పించాలని ప్రభుత్వం సంకల్పించింది. అయితే రేషన్‌కార్డు కలిగిన కుటుంబాలకే రూ.5 లక్షల కుటుంబబీమా అమలు చేస్తాం. ప్రస్తుతం వ్యవసాయ భూమి కలిగిన రైతులకు కల్పిస్తున్న రూ.5 లక్షల బీమా సదుపాయాన్ని రేషన్‌కార్డు కలిగిన కుటుంబాలకు ఇస్తాం. అప్పుడు రైతుబీమా కూడా అందులోకే వస్తుంది. కుటుంబ ఆర్థిక స్తోమత నిర్ధారణకు రేషన్‌కార్డు ఒక్కటే కొలమానం.

### తెలంగాణ విద్యావిధానంలో సంస్కరణలు

తెలంగాణ విద్యావిధానంలో మార్పులు తీసుకొస్తున్నాం. అందుకోసం దేశవ్యాప్తంగా అమలవుతున్న 10 ప్లస్ 2 విధానాన్ని తీసుకురావాల్సిన అవసరముంది. ఈ మేరకు విద్యాకమిషన్ ఇచ్చిన నివేదికను కె.కేశవరావు నేతృత్వంలోని ఓ కమిటీకి అప్పగించాం. ఈ కమిటీకి అభ్యంతరాలు, సూచనలు ఇస్తే, తుది నివేదిక ఇస్తుంది. దాన్ని అమలు చేసే బాధ్యత నాది.

### రూ.3.30 లక్షల కోట్ల పాత అప్పులు చెల్లించాం

మేం అధికారంలోకి వచ్చిన తర్వాత 2023 డిసెంబర్ 1 నుంచి 2026 ఫిబ్రవరి 28 వరకు రూ.3.47 లక్షల కోట్లు అప్పుగా తెచ్చాం. అందులో రూ.3.30 లక్షల కోట్లు కేసీఆర్ ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీ కింద చెల్లించాం. ఇందులో రూ.44 వేల కోట్లు కాళేశ్వరం కోసం చేసిన అప్పులు చెల్లించాం. చేసిన మొత్తం అప్పుల్లో కేవలం రూ. 17 వేల కోట్లను మాత్రమే ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించాం.

### చట్టపరంగానే విచారణ

ఫార్ములా--ఈ రేస్, ఫోన్ ట్యాపింగ్, డ్రగ్స్ కేస్ ఏదైనా చట్టప్రకారంగానే విచారణ జరుగుతుంది. ప్రభాకర్‌రావు 20 నెలలు ఇండియాలోనే లేడు. ఆయన వచ్చిన తర్వాత జరిపిన విచారణలో ఇచ్చిన స్టేట్‌మెంట్ల ఆధారంగా తదుపరి చర్యలు ఉంటున్నాయి. ఆరువేల ఫోన్లు ట్యాప్ అయినట్టు తేలింది.

అందులో భాగంగానే స్టేట్‌మెంట్లు రికార్డు చేస్తున్నారు. ఫోన్‌టాపింగ్ కేసులో క్లీన్‌చిట్ ఇచ్చినట్టు హరీశ్‌రావు చెబుతుండడం తప్పు. చక్రధర్‌గౌడ్ పంజగుట్ట పీఎస్‌లో తనను హరీశ్‌రావు బెదిరించాడని చేసిన ఫిర్యాదుకు సంబంధించిన కేసు అది.

# పెట్రో ధరల మోత

(మొదటి పేజీ తరువాయి)

ధర లు శుక్రవారం అర్ధరాత్రి నుంచి అమల్లోకి వచ్చాయి. హెచ్‌పీసీఎల్ పవర్ పెట్రో ల్, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ పవర్ పెట్రోల్ ధరలను పెంచాయి. అయితే, ప్రస్తుతానికి రెగ్యులర్ పెట్రోల్, డీజిల్ ధరలు యథాతథం గా కొనసాగుతున్నాయి. ఇరాన్‌తో యుద్ధ పరిస్థితుల రీత్యా ఇప్పటికే ఎల్పీజీ సంక్షోభాన్ని సృష్టిస్తోంది. గల్ఫ్‌ప్రాంతంలోని చమురు, గ్యాస్ మౌలిక వసతులపై దాడులు పెరగడం, హోర్ముజ్ జలసంధి మార్గంలో నౌకల ప్రయాణానికి ప్రమా దం ఉండడం గ్లోబల్ మార్కెట్లను వణికిస్తోంది. ఇంధన సరఫరా అంతరాయం భయాలతో బ్రెంట్ క్రూడ్ ధరలు 108 డాలర్లకు పైగా ట్రేడ్ అవుతోంది. వారాంతానికి మరో ఐదు శాతం పెరగవచ్చు. క్రూడ్ ధర 110 డాలర్లను దాటితే భారత్‌కు ఆయిల్ భారం తట్టుకోవడం కష్ట మవుతోందని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. చమురు ధరలు పెరుగుతున్న కొద్దీ ఇంధన ధరల పెంపు తప్ప దన్న పరిస్థితులు కన్పిస్తున్నాయి. పారిశ్రామిక డీజిల్‌ను సాధారణ పెట్రోల్ పంపులలో అమ్మరు. దీనిని ఫ్యాక్టరీలు, పెద్ద జనరేటర్లు, మైనింగ్ కంపెనీలు, నిర్మాణ స్థలాలు, పవర్ ప్లాంట్లు నేరుగా కొనుగోలు చేస్తాయి. గతంలో చమురు కంపెనీలు బ్రాండెడ్, హై-ఆక్టేన్ ప్రీమియం పెట్రోల్ ధరలను లీటరుకు సుమారు రూ. 2.35 మేర పెంచాయి. అయితే, సాధారణ పెట్రోల్ ధరలో ఎలాంటి మార్పూ లేకపోవడంతో వినియోగదారులకు ఊరట లభించింది.

# గ్యారంటీలకు ఘోరీ

## సీఎం, డిప్యూటీ సీఎంలపై హరీశ్‌రావు ఫైర్

హైదరాబాద్: ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఘోరీ కట్టారని బీఆర్ఎస్ శాసనసభా పక్ష ఉప నేత హరీశ్‌రావు విమర్శించారు. ఇది దగాకోరు, ప్రజలను తీవ్రంగా నిరాశపరిచే బడ్జెట్ అని అన్నారు. వృద్ధాప్య, దివ్యాంగుల పింఛను పెంపు ఊసే లేదని, మహిళలకు ఇస్తామన్న రూ.2,500 ప్రస్తావన కానీ, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి రూ.4 వేల గురించిన కనీస ఊసు కానీ లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరు గ్యారంటీల్లో కొన్ని అమలు చేస్తూ అందులోనూ గత బడ్జెట్‌తో పోలిస్తే కోతలు పెట్టారన్నారు. ఆరు గ్యారంటీల విషయంలో గతేడాది రూ.56 వేల కోట్లు పెడితే, ఈ బడ్జెట్‌లో రూ.50 వేల కోట్లకు కుదించారని పేర్కొన్నారు. కొత్త పింఛన్లు కాదు ఉన్న పింఛన్లు ఊడగొడుతున్నారని ధ్వజమెత్తారు. 3 లక్షల పింఛన్లు తొలగించి, 2 లక్షల కొత్త పింఛన్లు ఇస్తామంటున్నారని విమర్శించారు. 18 ఏళ్లు పైబడిన విద్యార్థినులకు స్కూటీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. శుక్రవారం ప్రభుత్వం అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాత బీఆర్ఎస్ఎల్పీ కార్యాలయంలో ఎమ్మెల్యేలు కొత్త ప్రభాకర్‌రెడ్డి, కేపీ వివేకానంద, సంజయ్, పల్లా రాజేశ్వరరెడ్డి, చింతా ప్రభాకర్‌లతో కలిసి హరీశ్‌రావు విలేకరులతో మాట్లాడారు.

### 20 పేజీలు, రూ.20 వేల కోట్లు పెంచారు తప్ప..

'బడ్జెట్ ప్రసంగాన్ని 20 పేజీలు, బడ్జెట్‌ను రూ.20 వేల కోట్లు పెంచారే తప్ప.. ఆరు గ్యారెంటీల ఊసెత్తలేదు. నిధుల కేటాయింపు చేయలేదు. కాగితాల మీద అంకెలు ఉన్నాయి తప్ప.. ప్రజల కష్టాలు తీర్చడంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు. గత బడ్జెట్‌లో చెప్పిన పథకాలు అమలు చేయలేదు. మళ్లీ అవే పథకాలు వల్లవేశారు. గత బడ్జెట్‌లోనే రాజీవ్ యువ వికాసం పథకానికి రూ.6 వేల కోట్లు కేటాయించారు కానీ పైసా విడుదల చేయలేదు. మళ్లీ ఈసారి బడ్జెట్‌లో అంతే మొత్తాన్ని ప్రతిపాదించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా విషయంలోనూ అదే జరిగింది. ఇందిరమ్మ, రాజీవ్‌గాంధీల పేర్లు చెప్పివారి ఆత్మ క్షోభించేలా చేస్తున్నారు..'అని హరీశ్‌రావు విమర్శించారు.

### మూడు ముక్కలు చేయడం తప్ప..

'తెలంగాణను క్యూర్, ప్యూర్, రేర్ పేరిట, హైదరాబాద్ కార్పొరేషన్‌ను మూడు కార్పొరేషన్లుగా మూడు ముక్కలు చేయడం తప్ప చేసిందేమీ లేదు. క్యూర్, ప్యూర్, రేర్ కాదు.. చోర్ మోడల్, గోల్‌మాల్ మోడల్. బడ్జెట్ అంతా బోగస్. అభయహస్తం కాదు రిక్త హస్తమని ప్రజలకు అర్థమైంది. పింఛన్ల పెంపు ఎప్పుడా అని ప్రజలు ఎదురు చూస్తున్నారు. పదవీ విరమణ ఉద్యోగులకు ప్రయోజనాలు లేవు. అన్ని కులాలకు, వర్గాలకు మొండిచేయి చూపారు.

### మూడేళ్లు కాకుండానే రూ.3.5 లక్షల కోట్ల అప్పులు

మూడేళ్లు నిండకముందే రూ.మూడున్నర లక్షల కోట్ల అప్పులు చేశారు. అంత అప్పు చేసి ఒక్క రూపాయితో ఒక్క ప్రాజెక్టు అయినా నిర్మించారా? కేసీఆర్ కాళేశ్వరం కట్టారు. మిషన్ భగీరథ అమలు చేశారు. మెడికల్ కాలేజీలు కట్టించారు. కేసీఆర్ తాను తెచ్చిన అప్పులను మూలధన పెట్టుబడిగా మార్చి సంపద సృష్టించారు. మీరు వచ్చాక చరిత్రలో ఎన్నడూ లేనంతగా అప్పు పెరిగింది. 27 శాతం నుంచి 29 శాతానికి పెంచారు..'అని బీఆర్ఎస్ నేత విమర్శించారు.

### ఫిరాయింపు ఎమ్మెల్యేలను కూర్చోబెట్టుకుని..

'ఫిరాయింపు ఎమ్మెల్యేలను కూర్చోబెట్టుకుని అంబేద్కర్ సూక్తులు మాట్లాడటం సిగ్గుచేటు. బీఆర్ఎస్ పదేళ్ల కాలంలో రాష్ట్రాన్ని బూడిద నుంచి ఫీనిక్స్ పక్షిలాగా ఎగిరింప చేసింది. ఆ ఫీనిక్స్ పక్షిని బూడిద చేసిన పాపం మీది. స్కాంలు తప్ప స్కీంలు ఉన్నాయా? మేడారం టెండర్లలో ఏం జరిగిందో మీ కేబినెట్ మంత్రి కుమార్తెనే చెప్పారు. నాసిరకం పనులతో నాలుగు రోజులకే భాగోతం బయటపడింది. ఇండస్ట్రియల్ హబ్ కాదు.. కరప్షన్ హబ్‌గా మార్చారు.



## బాధితునికి ఎల్ ఓ సి అందజేత

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) మార్చి 20.**

జగిత్యాల రూరల్ మండలంలోని నర్సింగాపూర్ గ్రామానికి చెందిన నాగపురి సురేష్ గుండె సంబంధిత వ్యాధితో నిమ్స్ హాస్పిటల్ లో ఉండగా గ్రామ నాయకులు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ దృష్టికి తీసుకురాగా వారి కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 2 లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసి శుక్రవారంనాడు అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్. వెంట రాయికల్ మాజీ ఎంపీపీ సంధ్యారాణి సురేందర్ నాయక్ ఉన్నారు.

## బడ్జెట్ అంచనా వాస్తవికతకు దూరం

### జిల్లా పరిషత్ తొలి ఛైర్ పర్సన్ దావ వసంత సురేష్.

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) మార్చి 20.**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 2026-27 సంవత్సరం వార్షిక బడ్జెట్ వాస్తవికత కు దూరం ఉందని జిల్లా పరిషత్ తొలి ఛైర్ పర్సన్ దావ వసంత సురేష్ ఆరోపించారు. రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో అమలు కాలేదని, రైతు భరోసా కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. సాగునీటి ప్రాజెక్టు ల నిర్మాణం పై, అభివృద్ధి పై ప్రభుత్వ చిత్త శుద్ధి కొరవడినట్లు స్పష్టమైందని, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనలో ప్రభుత్వం వైఫల్యం ఈ బడ్జెట్ తో బయట పడిందన్నారు. ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్ లో గ్రామీణ అభివృద్ధికై కేటాయించిన నిధుల కొరత బడ్జెట్ డొల్లతనం, ప్రభుత్వ పనితీరును తేటతెల్లం చేస్తున్నాయని, విద్యా, వైద్యం, ఉద్యోగ, ఉపాధి, గ్రామీణ, రైతు ఇలా అన్ని వర్గాలను మభ్య పెట్టేలా అంకెల గారడీ తో బడ్జెట్ ప్రవేశ పెట్టారని వసంత ఆరోపించారు. అసలు ప్రస్తుత రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి, ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ కు పొంతన లేకుండా పోయిందని విమర్శించారు.




## ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ విప్ రావడం పట్ల సంబరాలు

**జమ్మికుంట మార్చి 20 (ప్రజాతీర్పు)**

తెలంగాణ పిసిసి ఉపాధ్యక్షులు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ కు వి ప్ రావడం పట్ల కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా ఫిషర్ మెన్ ఛైర్మన్ బండి మల్లేష్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బాణసంచా కాల్చి ,స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డివానిపల్లి సర్పంచ్ గడ్డి శ్రీనివాస్, వంగ రామకృష్ణ, మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో పని చేసే ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ గుర్తించి ఉన్నతమైన పదవులు కల్పిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేని కష్టకాలంలో హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జిగా ప్రతి కార్యకర్తకు అండగా ఉంటూ అనేక పోరాటాలు చేశారని గుర్తు చేశారు. రానున్న రోజుల్లో ఇంకా ఉన్నతమైన పదవులు వెంకట్ కు రాష్ట్ర ప్రభుత్వం కల్పించాలని కోరారు. మండలంలో ఉన్నటువంటి సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్యకర్తలను హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బండి మల్లేష్ ఫిషర్మెంట్ ఛైర్మన్ కరీంనగర్ జిల్లా వంగ రామకృష్ణ, మండల సీనియర్ నాయకులు సర్పంచ్ గడ్డి శ్రీనివాస్ ఉప సర్పంచ్ అరెల్లి రమేష్,గుండారపు సాయికుమార్, యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి మంకు ఐలయ్య,ధంసాని కిరణ్,పెద్ది అభి,జక్కు కుమార్,పరకాల విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి గా వేముల కృష్ణ

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిరాల స్టాఫ్ రిపోర్టర్) మార్చి 20**



మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గా కాసిపేట మండలంలోని సోమగూడెం గ్రామానికి చెందిన వేముల కృష్ణను నియమితులయ్యారు. విద్యార్థి దశ నుంచే కాంగ్రెస్ పార్టీ బలోపేతం దిశగా కృషి చేస్తూ, దశల వారీగా పార్టీ బలోపేతమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న వేముల కృష్ణ పనితనాన్ని గుర్తించి జిల్లా ప్రధాన కార్యదర్శి గా నియమానికి కృషి చేసిన పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంచిర్యాల శాసన సభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మాజీ డీసీసీ అధ్యక్షులు సురేఖమ్మ, బెల్లంపల్లి శాసన సభ్యులు గడ్డం వినోద్, జిల్లా పార్టీ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి గారికి, ఆదాని సిమెంట్ కంపెనీ కార్మిక యూనియన్ అధ్యక్షుడు సత్యపాల్ రావు గార్లకు ధన్యవాదాలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా, ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి ముందుకు సాగుతామని చెప్పారు.

### రాజకీయ ప్రస్థానం పార్టీ పదవులు

1995 లో కాంగ్రెస్ పార్టీ లో మొదలైన మీ ప్రస్థానం 1997 లో కాసిపేట మండల ఎన్,ఎస్ యు,ఐ, అధ్యక్షుడిగా విద్యార్థి విభాగం లో మీ ఉనికిని తెలుపుకున్నారు...2001 లో ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఎన్ ఎస్ యు ఐ ప్రధాన కార్యదర్శిగా పని చేసి 2003 నుండి దాదాపు 5 సంవత్సరాలు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా 2008 నుండి మూడు సంవత్సరాలు యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా 2011 లో యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక లో విజయ సాధించారు...2014 లో ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శిగా,2017 లో కాంగ్రెస్ పార్టీ మంచిర్యాల జిల్లా కార్యదర్శిగా అలాగే 2019 లో జరిగిన సర్పంచ్ ఎలెక్షన్ లో పెద్దనపల్లి సర్పంచ్ గా భారీ మెజారిటీతో విజయం సాధించారు..2022 లో కాసిపేట మండల అధ్యక్షుడిగా సేవలు అందిస్తూ,అలాగే 2021 లో బోథ్ అసెంబ్లీ ఎల్,డి,ఎం,కో ఆర్డినేటర్ గా 2024 లో మంచిర్యాల నియోజకవర్గ కో ఆర్డినేటర్ గా ఎనలేని సేవలు కాంగ్రెస్ పార్టీ కి అందిస్తూ ప్రతి పక్షంలో ఉన్నప్పుడు ఎంత ఇబ్బందులు పడ్డా తట్టుకొని నిలబడి మండలంలో కాంగ్రెస్ పార్టీ నీ నిలబెట్టిన నాయకుడు వేముల కృష్ణ....ఎంతో మంది తమ అవకాశాలకోసం పార్టీ లు మారినా,మీరు ఎన్ని ఇబ్బందులు,ప్రలోభాలకు తలొగ్గకుండా కాంగ్రెస్ పార్టీ అంటే వేముల కృష్ణ,వేముల కృష్ణ అంటే కాంగ్రెస్ పార్టీ అనేలా గుర్తింపు తెచ్చుకున్నారు.

# తిరుపతిలో కళారత్న నేషనల్ అవార్డు ను అందుకున్న సబ్బని కృష్ణ

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిరాల స్టాఫ్ రిపోర్టర్) మార్చి 20**



46సంవత్సరాల కళామతల్లి సేవకు గుర్తింపుగా ప్రజకళాకారుడు సబ్బని కృష్ణ కు తిరుపతి లో "కళారత్న నేషనల్ అవార్డు"ను ప్రధానం చేసిన బహుజన సాహిత్య అకాడమీ బి.ఎస్.ఎ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ప్రజానాట్యమండలి జిల్లాకార్యదర్శిగా, రాష్ట్ర అధ్యక్షుడుగా, గౌరవ అధ్యక్షుడుగా, రచయితగా, గాయకుడిగా, దర్శకుడిగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో పాటు తమిళనాడు, మహారాష్ట్ర, బిహార్, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ తదితర రాష్ట్రాలలో కూడా వేలాది నాటికలను,నాటకాలను, నృత్యనాటికలను, వీధి నాటికలను, ఒగ్గు కథలను, వేలాది ప్రదర్శనలు ఇస్తూ ,ప్రజల భాష,ప్రజల బాణీలు తీసుకొని వాటికి ప్రజల కష్టాలను జోడించి పాలకుల విధానాలను ఎండగట్టే పాటలు అల్లి ప్రజల్లో చైతన్యాన్ని రేకెత్తించి పోరుబాటలో నడిపించిన,ఈదోపిడి పాలనకు చరమగీతం పాడాలని నిరంతరం శ్రమిస్తున్న,ఎర్రకోటపై ఎర్రజెండాను ఎగురవేయాలని నినదించిన,విప్లవ భావజాలం మెండుగా ఉన్న,బహుముఖ ప్రజ్ఞాశాలి,ప్రజానాయకుడు, ఎం,సి,పి,ఐ,యు, పార్టీ మాజీ కేంద్ర నాయకుడు, ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లోని అన్ని వర్గాల ప్రజలకు, కళాకారులకు సుపరిచితులు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ప్రజలకు కళాకారులకు కామ్రేడ్ సబ్బని కృష్ణ ను బహుజన సాహిత్య అకాడమీ నేషనల్ ప్రెసిడెంట్ నల్ల రాధాకృష్ణ, ఈనెల 15వ తేదీ ఆంధ్ర ప్రదేశ్ లోని తిరుపతి నగరంలో జరిగిన బహుజన రైటర్స్ 18వ సౌత్ ఇండియా కాన్ఫరెన్స్ కళారత్న నేషనల్ అవార్డు ను ప్రధానం చేసి ఘనంగా సన్మానించినారు. ఈ కార్యక్రమంలో డా.యు. సుబ్రహ్మణ్యన్ బి.ఎస్.ఎ నేషనల్ జనరల్ సెక్రెటరీ, జి.విష్ణువర్ధన్ బి.ఎస్.ఎ సౌత్ ఇండియా జనరల్ సెక్రెటరీ, కాన్ఫరెన్స్ కన్వీనర్ మరియు ఏడు రాష్ట్రాలకు చెందిన కవులు కళాకారులు, రచయితలు గాయకులు, మేధావులు, అవార్డు గ్రహీతలు తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి కళారత్న నేషనల్ అవార్డు అందుకున్న సబ్బని కృష్ణను కవులు,కళాకారులు, మేధావులు,అన్ని వర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, అభినందించారు




## జనగణన కార్యక్రమాన్ని ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలి

### భవిష్యత్తు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రణాళికకు గణాంకాలు కీలకం...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) మార్చి 20.**

జనగణన కార్యక్రమాన్ని ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ లు బి. ఎస్. లత మరియు బి. రాజ గౌడ్ తెలిపారు. శుక్రవారం జనగణన 2027 కార్యక్రమం నిర్వహణలో భాగంగా తొలిదశలో నిర్వహించనున్న హౌస్ లిస్టింగ్ , హౌసింగ్ సెన్సెస్ సంబంధించి సంబంధిత అధికారులకు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న మూడు రోజుల శిక్షణ ముగింపు కార్యక్రమం నిర్వహించారు. జిల్లా అదనపు కలెక్టర్ లు మాట్లాడుతూ... జనగణన తొలి దశ లో నిర్వహించాల్సిన హౌస్ లిస్టింగ్ కార్యక్రమం పై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో చెప్పిన అంశాలు ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గతంలో పలు మార్లు సామాజిక, ఆర్థిక సర్వే నిర్వహించామని, ఇందులో సమాచారం అందించడం ఐచ్ఛికమని, కానీ జనగణన కార్యక్రమంలో ప్రతి ఒక్కరు తప్పనిసరిగా సమాచారం ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. జనగణన కార్యక్రమంలో సమాచారం ఇవ్వడానికి నిరాకరించినా, తప్పుడు సమాచారం అందించిన చట్టం ప్రకారం కేసు నమోదు చేసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఎన్యుమరేటర్లకు జనగణన సంబంధించి అన్ని అంశాలలో పూర్తి అవగాహన ఉండాలని అన్నారు. జనగణన సంబంధించి అధికారులకు ఇచ్చిన మేటిరియల్ ఒకటి రెండు సార్లు చదవాలని అన్నారు. జనగణన సంబంధించి సాఫ్ట్ వేర్ పని తీరు గమనించాలని, ప్రతి ఒక్క అంశాన్ని అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని కింది స్థాయి సిబ్బందికి వదిలి పెట్టవద్దని అన్నారు. జనగణన కార్యక్రమం దేశ అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రజల నివాస గృహాల వివరాలు, మౌలిక సదుపాయాల స్థితి, కుటుంబాల వివరాలు తదితర అంశాలను ఈ దశలో నమోదు చేయడం జరుగుతుందని వివరించారు. శిక్షణలో భాగంగా డేటా సేకరణ విధానం, డిజిటల్ పరికరాల వినియోగం, ఫీల్డ్ స్థాయిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. మే 11 నుంచి జనగణన కార్యక్రమం ప్రారంభమై అవకాశం ఉందని పేర్కొన్నారు. జిల్లాలో జనగణన కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా భవిష్యత్తులో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ప్రణాళికకు అవసరమైన ఖచ్చితమైన గణాంకాలు సిద్ధమవుతాయని పేర్కొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో.. ఏవో హకీమ్ మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు



## మానవత్వం చాటుకున్న ఆలయ చైర్మన్ ఇంగిలే రామారావు

- ఆలయంలో పనిచేస్తున్న మహిళా సిబ్బందికి చీరల పంపిణీ

**జమ్మికుంట మార్చి 20 (ప్రజాతీర్పు)**

అపర భద్రాద్రిగా పేరుపొందిన శ్రీ ఇల్లంతకుంట సీతారామచంద్రస్వామి దేవస్థానం లో విధులు నిర్వహిస్తున్న మహిళా సిబ్బందికి మానవత దృక్పథంతో చీరలు పంపిణీ పంపిణీ చేశారు. ఆలయంలో పనిచేస్తున్న ఐదు మంది మహిళా సిబ్బందికి రామారావు తన సొంత డబ్బులతో ఖరీదు చేసిన చీరలను వారికి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని ఆలయంలో పనిచేస్తున్న మహిళా సిబ్బందికి చీరలు అందించాలని ఒక చిన్న సదుద్దేశంతో వారికి శ్రీరామనవమి కానుకగా అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు గోడిశాల పరమేష్, నారాయణ రెడ్డి దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ ఆధ్వర్యంలో పచ్చ రంగుల జెండా ఆవిష్కరణ

**చెన్నారావుపేట మార్చి 20 (ప్రజా తీర్పు)**



చెన్నారావుపేట గ్రామంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో సంప్రదాయబద్ధంగా పంచరంగుల జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.సంఘం అధ్యక్షుడు రాసమల్ల సతీష్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో, ముందుగా శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి గారి ప్రతిమను గ్రామంలోని వాడవాడలా ఊరేగించారు. అనంతరం విశ్వబ్రాహ్మణ సంఘం భవనం వద్ద పంచరంగుల జెండాను ఆవిష్కరించారు. ఏటా ఉగాది సందర్భంగా ఆనవాయితీగా వస్తున్న ఈ వేడుకను స్థానిక విశ్వబ్రాహ్మణులు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వజ్జంతి రంజిత్, కోశాధికారి మడప రాజు, ప్రచార కార్యదర్శి వజ్జెంతి రమేష్‌లతో పాటు సంఘ సభ్యులు శంకర్, సదానందం, రమేష్, నరసింహచారి, వెంకన్న, సాంబయ్య, గంగయ్య, తిరుపతి, జితేందర్, రాజు, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీబి ముక్త్ భారత్ అభియా న్ వైద్య శిబిరం

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిరాల స్టాఫ్ రిపోర్టర్) మార్చి 20**



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని తాండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టిబి ముక్త్ భారత్ అభియాన్ వైద్య శిబిరం నిర్వహించారు స్తానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ లు డా.ఝాన్సీరాణి, డా.లక్ష్మి ప్రసన్న,అక్కడ హాజరైన రోగులు, ప్రజలతో మాట్లాడారు. ఆయన క్షయ వ్యాధి నివారణ కై మరియు హెచ్ఐవి వ్యాధి గురించి అవగాహన కల్పిస్తూ రెండు వారాలకు పైగా దగ్గు లక్షణాలు ఉంటే క్షయ వ్యాధిగా అనుమానించాలన్నారు, హెచ్ఐవి వ్యాప్తి చెశీదకుండా తగిన జాగ్రతలు పాటించాలని దీంట్లో భాగంగా పోస్టర్లని అవగాహన కొరకు విడుదల చేసి ప్రజల ముందు ఆవిష్కరించారు.జిల్లాలోని ప్రతి ఆరోగ్య కేంద్రంలో వ్యాధి నిర్ధారణ తెమడ పరీక్షలు, ఎక్స్ రే పరీక్ష ఉచితంగా చేస్తున్నారు. క్షయ వ్యాధి నిర్ధారణ జరిగితే ఉచితంగా చికిత్స అందిస్తూ, చికిత్స పూర్తయ్యే వరకు ప్రతినెల 1000 చొప్పున పోషణ భత్యాన్ని ప్రభుత్వం అందిస్తుందని ఆయన తెలిపారు. వ్యాధి నిరోధక శక్తి తక్కువ ఉన్నవారికి ఈ వ్యాధి తొందరగా వ్యాపిస్తుందని, అందుకు అన్ని రకాల పోషకాహారాలు దొరికే ఆహారాన్ని తీసుకోవడం ఉత్తమ మార్గం అన్నారు. సత్వరమే వ్యాధి నిర్ధారణ జరిగి చికిత్స ప్రారంభించి వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చు అని తెలిపారు. తుంపర్ల ద్వారా ఒకరి నుంచి ఇంకొకరికి వ్యాప్తి చెందే ఈ వ్యాధి మద్యం సేవించే వారికి పొగాకు నమిలే వారికి సోకే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ శిబిరంలో అవసరం ఉన్నవారికి అన్ని రకాల పరీక్షలు చేశారు. అలాగే తెమడ పరీక్ష కోసం 21మందికి, ఎక్స్ రే అవసరం ఉన్నవారికి 84మందికి ఇంటికి దగ్గరలోకి పోర్టబుల్ ఎక్స్ రే యంత్రం ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఎక్స్ రే తీయడం జరిగింది. ఈ శిబిరంలో గ్రామ సర్పంచి సురేష్, ఉప సర్పంచి సత్యనారాయణ, వార్డు మెంబర్స్, కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ పుట్ట సత్తయ్య,హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ శ్రీనివాస్, డివిజన్ క్షయవ్యాధి సూపర్ వైజర్ శ్రీపెల్లి శశికాంత్,ఐసిటిసి కౌన్సిలర్ జగన్మోహన్ హెల్త్ సూపర్ వైజర్లు,పద్మ,తార,రమాదేవి,హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఏఎన్ఎంలు,తిరుపతమ్మ, శ్రీలత ల్యాబ్ టెక్నీషియన్ లు హాకీశీ, యాదవ్, దేవదాసు ఎక్స్రే టెక్నీషియన్ పవన్,ఆశ కార్యకర్తలు,కవిత,రేవతి, భారతి,రాజేశ్వరి,భాగ్య ఎస్-ఎస్ఎంఎం,ఎన్జీవో,ఓ,ఆర్ డబ్ల్యు,ఎస్,మమత,రోజ తదితరులు సేవలందించారు.

# జాతీయ భావన, ఐక్యత లేని ఏ దేశం మనుగడ సాధించదు

- సంస్కృతి, సాంప్రదాయాలు, ధర్మ పరిరక్షణ ధ్యేయంగా ఆర్ఎస్ఎస్ వందేళ్ల ప్రయాణం
- డాక్టర్ జి ఒక యుగ ద్రష్ట
- విద్యా భారతి దక్షిణ మధ్య క్షేత్ర కార్యదర్శి ఆయాచితుల లక్ష్మణరావు

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) మార్చ్ 20**




భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలు, ధర్మ పరిరక్షణ ధ్యేయంగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ( ఆర్ఎస్ఎస్ ) వందేళ్ల ప్రయాణం కొనసాగిందని విద్యా భారతి దక్షిణ మధ్య క్షేత్ర కార్యదర్శి ఆయాచితుల లక్ష్మణరావు అన్నారు. ఆర్ఎస్ఎస్ కరీంనగర్ ఆధ్వర్యంలో పరమ పూజనీయ డాక్టర్ హెడ్గే వార్ జయంతి , ఉగాది ఉత్సవ వేడుకలు నగరంలోని రెవెన్యూ గార్డెన్స్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన ఆయన మాట్లాడుతూ పరమ పూజనీయ డాక్టర్ జి ఒక గొప్ప దేశభక్తుడు, భావితరాలకు ఒక ఆదర్శ మూర్తిగా వెలుగొందిన నాయకుడు అని కొనియాడారు. కళ్ళకు కనిపించే దృశ్యంను చూడడాన్ని దృష్టి అంటారని, భవిష్యత్తులో జరగబోయే దాన్ని ఊహించి పని ప్రారంభించే వారిని ద్రష్ట అంటారని, అలా డాక్టర్ జి భవిష్యత్తులో జరగబోయే దానిని ఊహించిన గొప్ప వారని అందుకే డాక్టర్ జి ని యుగ ద్రష్ట అంటారని తెలిపారు. 1889లో జన్మించిన డాక్టర్ జి చిన్న వయసులోనే దేశం స్థితి, దేశ బానిసత్వం గురించి ఆలోచించేవారని, స్కూల్లో చదువుకునే వయసులోనే వందేమాతరం ఉద్యమాన్ని నిర్మాణం చేశారన్నారు. వైద్య విద్యను అభ్యసించిన డాక్టర్ జి ఉద్యోగ ప్రయత్నాలు చేయకుండా తన జీవితాన్ని దేశం కోసం అంకితం చేయాలనే సంకల్పం తీసుకున్నారన్నారు. ఆ రోజుల్లో డాక్టర్ జి కాంగ్రెస్ లో ఒక ముఖ్య నాయకుడిగా పనిచేశారని తెలిపారు. గాంధీజీ ఇచ్చిన పిలుపు మేరకు ఉప్పు సత్యాగ్రహం చేసి తొమ్మిది నెలలు జైలు శిక్షణ కూడా అనుభవించారని అన్నారు. డాక్టర్ జి స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొంటూనే అసలు ఈ దేశం ఎందుకు పరాధీనమైంది ..? దేశ భవిష్యత్తు ఏంటి అనే ఆలోచన ఆయన మదిలో మొదలైందన్నారు. దేశ పరం వైభవ స్థితి కోసం, దేశంలో జాతీయవాదం బలపడాలనే ఆకాంక్షతో, మన సంస్కృతి సాంప్రదాయాలు ధర్మ స్థాపన సంకల్పంతో 1925 లో డాక్టర్ జి ఆర్ఎస్ఎస్ ను స్థాపించారని తెలిపారు. పట్టుమని పదిమంది కూడా లేని చిన్నపిల్లలతో ప్రారంభించిన సంఘం నేడు ప్రపంచంలోనే అతిపెద్ద స్వచ్ఛంద సంస్థగా ఆవిర్భవించిందన్నారు. దేశంలోని అనేక రంగాల్లో ఆర్ఎస్ఎస్ లోని అనేక విభాగాలు పనిచేస్తున్నాయన్నారు. ఆర్ఎస్ఎస్ కింద పనిచేసే అనేక సంస్థలు, ఆర్గనైజేషన్ లు దేశ హితం, ఐక్యత కోసం తమవంతుగా కృషి చేస్తూ ముందుకు కొనసాగు తున్నాయన్నారు. జాతీయ భావన, ఐక్యత లేని ఏ దేశం కూడా మనగడ సాధించలేదన్నారు. నేడు ప్రపంచంలోని అనేక దేశాలు ఐక్యత లేని కారణంగా ఎన్నో సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయని, యుద్ధాలు చేసుకునే స్థితికి వచ్చాయన్నారు. జాతీయవాదం, ఐక్యతతో నే భారత దేశం నేటికీ వర్ధిల్లుతుందన్నారు. సంఘం వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నేడు సమాజంలోకి పంచ పరివర్తన్ తో ముందుకు కొనసాగుతుందన్నారు. ముఖ్య అతిధి కోటా విద్యా సంస్థల చైర్మన్ దబ్బేట అంజి రెడ్డి మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ లో పనిచేసే స్వయం సేవకులు సమాజం కోసం ఎంతో కమిట్మెంట్తో పనిచేస్తారని తెలిపారు. ఆర్ఎస్ఎస్ కు తాను ఒక బార్న్ స్టూడెంట్ లాంటి ( ఇప్పుడే పుట్టిన బేబీ ) వాడిని అన్నారు. తన పిల్లలను మాత్రం ఆర్ఎస్ఎస్ చూపించిన మార్గంలోనే ముందుకు తీసుక వెళుతున్నట్లు చెప్పారు. కార్యక్రమానికి ముందు ఉగాది ఉత్సవ వేడుకల్లో భాగంగా పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ విభాగ్ సహ సంఘ చాలక్ చక్రవర్థుల రమణాచార్యులు, జిల్లా సంఘచాలక్ దుర్శెట్టి నిరంజనా చారి నగర సంఘచాలక్ హన్మాండ్ల శ్రీనివాసరెడ్డి లతోపాటు స్వయంసేవకులు పుర ప్రముఖులు పాల్గొన్నారు.



# మెగా హెల్త్ క్యాంపులకు విశేష స్పందన

**రామడుగు, మార్చి 20 (ప్రజాతీర్పు ప్రతినిధి)**

రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో కొనసాగుతున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రామడుగు మండల కేంద్రంతో పాటు మండలంలోని గుండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో శుక్రవారం మెగా హెల్త్ క్యాంపులు విజయవంతంగా నిర్వహించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ఈ శిబిరాలు ఏర్పాటు చేసినట్లు డాక్టర్లు తెలిపారు. రామడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన మెగా క్యాంపును స్థానిక సర్పంచ్ మొయిజ్, పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గ్రీష్మన్య లు ఉపసర్పంచ్, వార్డ్ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ శిబిరంలో జనరల్ మెడిసిన్, కంటి, దంత, ఎముకలు కీళ్ళు, చిన్న పిల్లలు, స్త్రీ వ్యాధుల నిపుణులు పాల్గొని మొత్తం 154 మందికి వైద్య సేవలు అందించారు. అలాగే గుండి గోపాలరావుపేట పీహెచ్సీలో నిర్వహించిన మెగా హెల్త్ క్యాంపును సర్పంచ్ వనజ నరేందర్ రెడ్డి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రమేష్, ఉపసర్పంచ్ బుర్ర నరేష్ మరియు వార్డ్ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ శిబిరంలో వివిధ విభాగాలకు చెందిన వైద్యులు సేవలందించి మొత్తం 138 మందికి చికిత్సలు చేశారు. ఈ కార్యక్రమాన్ని డీటీసీఓ డాక్టర్ రవీందర్ రెడ్డి పర్యవేక్షించగా పీహెచ్సీ డాక్టర్లు సాయిరాజు, ఆయుష్ డాక్టర్ మాధురి, ఎంఎల్హెచ్పీ డాక్టర్లు, ఎంపీహెచ్ఈఓ, హెల్త్ సూపర్వైజర్లు, ఫార్మసిస్టులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మిక తనిఖీ

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ

**జమ్మికుంట మార్చి 20 (ప్రజాతీర్పు)**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ జమ్మికుంట మండలంలోని వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనుగుల ఆరోగ్య ఉప కేంద్రాన్ని,జమ్మికుంట ఆరోగ్య ఉప కేంద్రం 2 ను ఆకస్మిక తనిఖీ చేసి సిబ్బంది హాజరు రిజిస్టర్ ను,ఫార్మసీ రూమ్ ను,లేబర్ రూమ్ ను రికార్డులను పరిశీలించడం జరిగింది,తనిఖీ లో భాగంగా ఆరోగ్యశాఖ సిబ్బందికి క్రింది విషయాలపై దిశా నిర్దేశం చేశారు అందులో క్లినిక్స్ ను పగడ్బందీగా నిర్వహించాలి. అందులో ఎన్ సి డి పరీక్షలు హైపర్ టెన్షన్, డయాబెటిస్, బ్రెస్ట్ క్యాన్సర్ ,ఓరల్ క్యాన్సర్ సర్వైకల్ క్యాన్సర్ వంటి పరీక్షలు నిర్వహించాలి, లెప్రసి సర్వేను ఆశా కార్యకర్తలు ప్రతి గ్రామంలో విధిగా నిర్వహించి ప్రాథమిక దశలో గుర్తించాలి టీబి వ్యాధి నిర్ధారణ.హెచ్ పి వి వాక్సినేషన్ కు అర్హులైన బాలికలను వ్యాక్సిన్ వేసుకునే విధంగా వారికి అవగాహన కల్పించాలని ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలని సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, వేసవికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ముఖ్యంగా వడదెబ్బ పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని,సిబ్బంది సమయపాలన పాటించాలని విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని, బీపీ,షుగర్ మందులు ప్రైవేటుగా వాడేవారిని ప్రభుత్వం అందించే మందులనే వాడే విధంగా ప్రోత్సహించాలని ప్రభుత్వ మందులు సమర్ధవంతంగా పనిచేస్తాయని,అభా కార్డ్స్ ను ఇంప్రూవ్ చేయాలని ప్రజలందరూ ప్రభుత్వ వైద్యాన్ని వినియోగించుకునేలా ప్రోత్సహించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ తులసీదాస్,డాక్టర్ కార్తీక్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సదానందం,హెల్త్ ఎడ్యుకేటర్స్ పంజాల ప్రతాప్ గౌడ్, అడిదెల మోహన్ రెడ్డి సూపర్వైజర్ సదానందం ఫార్మసిస్ట్ రాజ శ్రీధర్ రావు పాల్గొన్నారు.



# ముస్లిం సోదరులకు పవిత్ర మాసం రంజాన్

## రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిరాల స్టాఫ్ రిపోర్టర్) మార్చి 20**

ముస్లిం సోదరులకు పవిత్ర మాసమైన రంజాన్ పండుగను పురస్కరించుకొని ప్రభుత్వం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందుతో పాటు తోఫా అందిస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. గురువారం మంచిర్యాల జిల్లాలోని జైపూర్ మండలం ఇందారం గ్రామంలోని మసీదులో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు, తోఫా పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాబు రావు లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ప్రభుత్వం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందుతో పాటు తోఫా అందిస్తుందని తెలిపారు. జైపూర్ మండలానికి 350 మంజూరు చేయగా ఇందారం గ్రామానికి 250 కేటాయించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశగా ప్రజా ప్రతినిధులు, అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో పారిశుధ్యం, త్రాగునీరు, ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ ఫైళ్ళ క్లియరెన్స్, ఇతర కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, ఇందులో భాగంగా ప్రజాప్రతినిధులకు కార్యక్రమం అమలుపై శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే విధంగా రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లు ఏర్పాటు చేసి పలు రకాల వృత్తి విద్యలో శిక్షణ అందించి ఉద్యోగ, వ్యాపార అవకాశాలు కల్పించేందుకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఈద్ కా తోఫా కార్యక్రమంలో భాగంగా ముస్లిం సోదరులకు కానుకలు అందజేసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. మసీదు సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ షెడ్ ను ప్రారంభించారు. అనంతరం క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని ఎ జోన్ లో గల బిలాల్ మసీదులో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ముస్లిం మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.



# కోర్టు వాయిదాలకు హాజరుకాకుండా తప్పించుకుని తిరిగిన ఇద్దరు నిందితుల అరెస్ట్

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) మార్చి 20**

నాన్ బెయిలబుల్ వారెంట్ అమలు చేసి రిమాండ్‌కు తరలించిన కోటపల్లి పోలీసులు మంచిర్యాల జిల్లా కోటపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో నమోదైన ఒక కేసులో కోర్టు వాయిదాలకు హాజరుకాకుండా తప్పించుకుని తిరుగుతున్న ఇద్దరు నిందితులను కోటపల్లి పోలీసులు అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరుపరచినట్లు కోటపల్లి ఎస్ఐ రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. కేసు వివరాలు: 2024 సంవత్సరంలో కోటపల్లి పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసులో క్రింది వ్యక్తులు నిందితులుగా ఉన్నారు. ూ1: కారడ కుమార్ అలియాస్ కొమురయ్య 38 సం, తండ్రి అంకయ్య ూ2: కారడ బాపు 35 సం, తండ్రి మదునయ్య నివాసం: కొండాంపేట గ్రామం, కోటపల్లి మండలం, మంచిర్యాల జిల్లా పై నిందితులు కేసు నమోదైనప్పటి నుండి గౌరవ కోర్టు వాయిదాలకు క్రమం తప్పకుండా హాజరుకాకుండా పోలీసుల కళ్లుగప్పి తప్పించుకుని తిరుగుతున్నారు. ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకున్న చెన్నూరు జుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ గారు వారిపై నాన్ బెయిలబుల్ వారెంట్ (ఎన్‌బీడబ్ల్యూ) జారీ చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కోటపల్లి పోలీసులు ప్రత్యేకంగా గాలింపు చర్యలు చేపట్టి పక్కా సమాచారంతో నిందితులను ఈ రోజు అరెస్ట్ చేశారు. అనంతరం వారిని గౌరవ న్యాయస్థానం ముందు హాజరుపరచగా కోర్టు వారికి రిమాండ్ విధించినట్లు ఎస్ఐ తెలిపారు.

# హామీల అమలుకు బడ్జెట్లో కేటాయింపులు ఏవి

## బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

**(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) మార్చి 20**



ఈసారి బడ్జెట్ లో నైనా ఆరు గ్యారంటీలు అమలు చేస్తారని ప్రజలు ఎంతో ఆశగా చూశారని , మళ్లీ వాళ్ళ ఆశలపై కాంగ్రెస్ నీళ్లు చల్లిందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి విమర్శించారు. బడ్జెట్లో కాంగ్రెస్ హామీలకు, ఆరు గ్యారంటీలకు కేటాయింపులే లేవన్నారు. మహిళలకు రూ.2500 ఊసే లేదన్నారు. చేయూత కింద ఇస్తామన్నా రూ.4000 ల పింఛన్ కు అతి గతి లేదన్నారు. తులం బంగారంకు ,. నిరుద్యోగ భృతికి కేటాయింపులు లేవన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే అనేకం ఉన్నాయని , బడ్జెట్ కాంగ్రెస్ హామీలకు అనుగుణంగా లేదని , బడ్జెట్ అంకెలు కేటాయింపులు, మాటలు ఘనంగా కనిపించే గారడి మాత్రమే అన్నారు. బడ్జెట్ కు విశ్వసనీయత లేదని కృష్ణారెడ్డి విమర్శించారు.

# చెరువులో పడి ఆవు మృతి

- శోకసముద్రంలో రైతు కుటుంబం.
- మరణించిన ఆవు విలువ సుమారు రూ. 60,000 వేలకు పైగా ఉంటుందని, తెలిపిన రైతు కుటుంబం.
- ప్రభుత్వం తమనీ ఆదుకోవాలంటూ రోదిస్తున్న రైతు కుటుంబం.

**చెన్నారావుపేట మార్చి 19 (ప్రజా తీర్పు)**



ఉగాది పర్వదినాన రైతు కుటుంబంలో తీరని విషాదం చోటుచేసుకుంది. వ్యవసాయ పనులకు చేదోడువాదోడుగా ఉంటూ, తమలో ఒకరిగా కలిసిపోయిన ఆవు మృతి చెందడంతో ఆ రైతు కుటుంబం కన్నీరుమున్నీరవుతోంది. ఈ హృదయవిదారక ఘటన వరంగల్ జిల్లా, చెన్నరావుపేట మండలం ఖాదర్‌పేట (గొల్లపల్లి) గ్రామంలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... గొల్లపల్లి గ్రామానికి చెందిన రైతు బట్టమేకల రవి తండ్రి మల్లేష్, తమ పెంపుడు ఆవును నీటి కోసం గ్రామ సమీపంలోని చెరువు వద్దకు తీసుకువెళ్లారు. అయితే, ఆవు ప్రమాదవశాత్తు చెరువులో పడిపోవడంతో మృతి చెందింది. కుటుంబ సభ్యులకు ఎంతో ఆత్మీయమైన ఆవు అకస్మాత్తుగా మరణించడంతో, ఆ కుటుంబం తీవ్ర శోకంలో మునిగిపోయింది. ఆదుకోవాలని వేడుకోలు మరణించిన ఆవు విలువ సుమారు రూ. 60,000 పైగా ఉంటుందని, తమ ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఇది తమకు తీరని నష్టమని రైతు కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ పనుల్లో తమకు అండగా ఉండే ఆవును కోల్పోవడం పండుగ పూట వారిని మరింత కృంగదీసింది. ఈ నష్టాన్ని దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వం తమను మానవీయ దృక్పథంతో ఆదుకోవాలని రవి, ఇతర కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.

# హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం

## మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్

**(నగేష్, సిద్దిపేట ప్రజా తీర్పు ప్రతినిధి) మర్చి 20**



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలు,ముఖ్యంగా 6 గ్యారెంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ మండిపడ్డారు. హామీలు అమలు చేయాలని కోరుతూ శుక్రవారం బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన ధర్నాలో పాల్గొన్నారు. అనంతరం పరిపాలన అధికారి రాజ్ కుమార్ కు హామీలు అమలు చేయాలని కోరుతూ వినతిపత్రం ఇచ్చి మాట్లాడారు. రుణమాఫీ,నిరుద్యోగ భృతి,మహిళలకు నెలకు ?2,500 వంటి హామీలు నెరవేర్చలేదని మండిపడ్డారు. హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. 6 గ్యారెంటీలు 420 హామీలు అమలు చేయకుండా ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని మండిపడ్డారు. రైతులకు హామీ ఇచ్చిన విధంగా రుణమాఫీ పూర్తిగా అమలు కాలేదని,రైతన్నను నిలువునా మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు. గ్యారెంటీలు అమలు చేసే వరకు పోరాటం కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. వంగ రామచంద్రారెడ్డి,కొత్తపల్లి వేణు గోపాల్,బాసంగారి వెంకట్,కాసన గొట్టు సంతోష్,గాడిపల్లి భాస్కర్,,విభీషణ్ రెడ్డి,తొడుపునూరి వెంకటేశం, మనోహర్, ప్రసాద్,అశోక్, శ్రీనివాస్, సత్యనారాయణ,ె ఇమ్మసారం సంతోష్, సునీల్, కార్తీక్ కనకరాజు, ఉమారెడ్డి,పద్మ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ బడ్జెట్ పై ఎల్ రమణ తీవ్ర అసంతృప్తి...

( గుండేటి రాజు ప్రజాతీర్పు
జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) మార్చి 20.



తెలంగాణ అసెంబ్లీలో నేడు ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌పై బీఆర్ఎస్ శాసనమండలి సభ్యులు ఎల్. రమణ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. "ఈ బడ్జెట్ రాష్ట్ర ప్రజలను తీవ్ర నిరాశకు గురిచేసింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలతో పాటు నిరుద్యోగులు, మహిళలు, వృద్ధుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారు. బీసీలకు ఇచ్చిన హామీలకు చట్టబద్ధత కల్పిస్తామని చెప్పిన ప్రభుత్వం మాట నిలబెట్టుకోలేదు. ముదిరాజులు, మున్నూరు కాపులు, గొల్ల కుర్మలు, చేనేత మరియు గీత కార్మికులతో పాటు ఇతర బీసీ కులాలకు మొండిచేయి చూపింది" అని ఆయన విమర్శించారు. ఎన్నికల ముందు ప్రకటించిన 'ఆరు గ్యారెంటీలు' బడ్జెట్‌లో ఎక్కడా కనిపించకపోవడం గమనార్హమని, వాటికి తగిన నిధుల కేటాయింపులు చేయకపోవడం ప్రజలను మోసం చేయడమేనని అన్నారు. గత బడ్జెట్‌లో రూ. 56 వేల కోట్లు కేటాయించి, ఈసారి దానిని రూ. 50 వేల కోట్లకు తగ్గించడం దారుణమని పేర్కొన్నారు. వంద రోజుల్లో అమలు చేస్తామని ఇచ్చిన హామీలు ఎందుకు నెరవేర్చలేదో ప్రభుత్వం వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో కేసీఆర్ సంపద సృష్టించి పేదలకు పంచుతూ సంక్షేమ స్వర్ణయుగాన్ని తీసుకువచ్చారని గుర్తు చేశారు. అయితే ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, బీఆర్ఎస్ హయాంలో ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్లకే నియామక పత్రాలు అందిస్తూ తామే 60 వేల ఉద్యోగాలు ఇచ్చామని చెప్పుకోవడం ప్రజలను తప్పుదోవ పట్టించడమేనని విమర్శించారు. పెన్షన్ల పెంపు కోసం ఎదురుచూస్తున్న ప్రజలను కూడా ప్రభుత్వం నిరాశపరుస్తోందని అన్నారు. చేనేత రంగంపై కూడా ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చూపుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన "నేతన్న బీమా", "నేతన్నకు చేయూత", "చేనేత మిత్ర", "నేతన్నలకు భరోసా" వంటి పథకాలు చేనేత కార్మికుల జీవన ప్రమాణాలను గణనీయంగా మెరుగుపరిచాయని తెలిపారు. చేనేత కార్మికులకు రూ. 1 లక్ష వరకు రుణమాఫీ చేయడంతో పాటు పావలా వడ్డీకే రుణాలు అందించిన విషయం గుర్తు చేశారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం చేనేత రుణమాఫీ పేరుతో అరకొర నిధులు విడుదల చేసి, మున్సిపాలిటీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కేవలం పట్టణ ప్రాంత చేనేత కార్మికులకు మాత్రమే లబ్ధి చేకూర్చి, గ్రామీణ నేతన్నలను విస్మరించిందని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా రుణమాఫీ కోసం ఇంకా రూ. 16 కోట్ల విడుదలకు ఉత్తర్వులు ఉన్నప్పటికీ, నేటి వరకు నిధులు విడుదల కాలేదని తెలిపారు. అదేవిధంగా "నేతన్నలకు భరోసా" పథకం కింద జియో ట్యాగ్ చేసిన మగ్గాలపై పనిచేసే కార్మికులకు ఏటా ?18,000, అనుబంధ కార్మికులకు ?6,000 ఆర్థిక సాయం అందిస్తామని హామీ ఇచ్చి రెండు సంవత్సరాలు గడిచిపోయినా, ఇప్పటికీ అమలు జరగకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. పేద వర్గాలకు, చేనేత కార్మికులకు, బీసీలకు న్యాయం చేయకుండా మోసం చేసిన ఈ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పే సమయం ఆసన్నమైందని ఎల్. రమణ హెచ్చరించారు.



## రేకుర్తి కంటి ఆసుపత్రి సందర్శించిన ఐడిబిఐ బ్యాంకు బృందం

(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) మార్చ్ 20

ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ బ్యాంక్ ( ఐడిబిఐ ) ఉన్నతాధికారుల బృందం శుక్రవారం కరీంనగర్ రేకుర్తి లోని లయన్ డాక్టర్ భాస్కర్ మాదేకర్ ఉదార నేత్ర వైద్యశాలను సందర్శించారు. బ్యాంకు సిఎస్ఆర్ నిధుల నుండి 70 . 20 లక్షల నిధులను రేకుర్తి కంటి ఆసుపత్రి అభివృద్ధి మంజూరు చేసిన విషయం విధితమే. ఈ నిధులతో" మాడ్యులర్ థియేటర్స్ నిర్మాణం" రోగుల రవాణా నిమిత్తశీ నూతన బస్సును కొనుగోలు చేయడం జరిగింది. శుక్రవారం ఐడిబిఐ బ్యాంకు సిజిఎం జానకిరామ్ డీజీఎం వెంకటేష్ మేనేజర్ శ్రీనివాస్, కొలిపాక శ్రీధర్ రేకుర్తి వైద్యశాలను సందర్శించారు. బ్యాంకు మంజూరు చేసిన డబ్బు ఖర్చుపెట్టిన విధానం పరిశీలించడశీతో పాటు, ఈ నిధులతో నిర్మించిన ఆపరేషన్ థియేటర్ ను ప్రారంభించారు. ఆస్పత్రి నిర్వహణ, అందిస్తున్న సేవల పట్ల బ్యాంక్ ఉన్నతాధికారుల బృందం సంతోషం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా ఆసుపత్రి చైర్మన్ కొండ వేణుమూర్తి అభ్యర్థన మేరకు నాలుగు కోట్ల విలువైన " లాసిక్ మిషన్ " కొనుగోలుకు సహకరిస్తామని చీఫ్ జనరల్ మేనేజర్ జానకిరామన్ సానుకూలంగా స్పందించారు. ఈ విషయమై వచ్చే ఆర్థిక సంవత్సరంలో పరిశీలిస్తామని మాటిచ్చారు. ఈ కార్యక్రమంలో చిదుర సురేశ్ ప్రకాశ్ హోల్ కోల అన్నారెడ్డి ముక్క శరత్ కృష్ణ మ్యాడమ్ శివకాంత్ సింగంరాజు ప్రవీణ్ చావ్లా తదితరులు పాల్గొన్నారు.

## విద్య రంగాన్ని విస్మరించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం

### ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చ రమేష్

( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) మార్చ్ 20



రాష్ట్ర ప్రభుత్వానికి విద్యారంగం పట్ల చిత్తశుద్ధి లేదనేది ప్రభుత్వం ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి కేటాయించిన నిధులను చూస్తే అర్థమవుతుందని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చ రమేష్ విమర్శించారు. ఇది ముమ్మాటికి విద్యార్థి వ్యతిరేక ప్రభుత్వం అని మచ్చ రమేష్ ప్రభుత్వాన్ని విమర్శించారు. ఈ సందర్భంగా మచ్చ రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి కేవలం 8.22% నిధులు కేటాయించడంలోనే విద్యారంగం పట్ల ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థమవుతుందన్నారు. ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులో విద్య పట్ల వివక్ష కనిపిస్తుందని తెలిపారు. రాష్ట్రంలో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ మేనిఫెస్టోలో కనీసం 15% నిధులు కేటాయిస్తామని చెప్పిశీదని కానీ కాంగ్రెస్ ఈ సంవత్సరానికి 8.22% మాత్రమే కేటాయించడం దారుణం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పదివేల కోట్ల పెండింగ్ ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ ఉంటే రాష్ట్ర ప్రభుత్వశీ మాత్రం కేవలం పెండింగ్ స్కాలర్ షిప్స్ ఫీజు రీయంబర్స్మెంట్ 4.343 కోట్లు కేటాయించి చేతులు దులుపుకోవడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో ఉన్న విశ్వవిద్యాలయాలకు తక్కువ నిధులు కేటాయించడం తగదన్నారు. యంగ్ ఇండియా సమీకృత గురుకులాలకు సుమారుగా 5000 కోట్ల రూపాయలను కేటాయిస్తే, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ గురుకుల పరిస్థితి ఏమిటి అని ప్రశ్నించారు. సంక్షేమ వసతి గృహాలు, కస్తూరిబా ప్రభుత్వ పాఠశాలల ఊసే లేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. డిగ్రీ కళాశాలలు, ఇంటర్నేషనల్ పాఠశాలలు, స్వంత భవనాలు నిధులు లేవని ఈ నిధులు విద్యా అభివృద్ధి కోసం కాదు ,విద్యా దరిద్ర్యానికి దారి తీస్తాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఎన్నికల్లో ఇచ్చిన విధంగా విద్యార్థులకు బడ్జెట్ కేటాయించకుండా విద్యార్థి వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని ఆరోపించారు. ఇలా చేస్తే రానున్న కాలంలో కాంగ్రెస్ కు రాష్ట్రంలో పుట్టగతులు ఉండవని మచ్చ రమేష్ హెచ్చరించారు.



## సీఆర్పీఎఫ్ విజయాలు అమర జవాన్లకు అంకితం

- ఘనంగా సిఆర్పిఎఫ్ 87వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

(భూక్య సందీప్, ప్రజాతీర్పు భద్రాద్రి కొత్తగూడెం) మార్చి 20

సిఆర్పిఎఫ్ బెటాలియన్ సాధించిన ప్రతి విజయం అమర జవాన్లకు అంకితం అని సీఆర్పీఎఫ్ కమాండెంట్ దీపక్ కుమార్ అన్నారు. శుక్రవారం సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీ ఆర్ పి ఎఫ్) 87వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని, యటపాకలోని 212వ బెటాలియన్ ప్రధాన కార్యాలయంలో ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కమాండెంట్ దీపక్ కుమార్ వాస్తవ్, చీఫ్ మెడికల్ ఆఫీసర్ (ఎస్.జి/కమాండెంట్) సుమిత్ సెహగల్, దినేష్ కుమార్ ( సెకండ్ఇన్ కమాండెంట్), అజయ్ ప్రతాప్ సింగ్ (డిప్యూటీ కమాండెంట్), రాకేష్ లాంబా (అసిస్టెంట్ కమాండెంట్) మరియు కార్ప్స్‌కు చెందిన ఇతర అధికారులు, జవాన్లు అమరవీరుల స్మారక చిహ్నం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దీపక్ కుమార్ మాట్లాడుతూ సిఆర్పిఎఫ్ విదేశారక్షణ కోసం పనిచేస్తుందని అన్నారు. ఇది నిర్వహణలో ప్రాణాలకు పెంచిన సీనియర్ పిఎఫ్ జవాన్ల త్యాగం స్ఫూర్తిదాయకమని అన్నారు. చతిస్గడ్ లోని బస్తార్ గ్రామంలో వామపక్ష తీవ్రవాద పై సిఆర్పిఎఫ్ ధనం సాధించిన విజయాలు దేశానికి గర్వ కారణమని అన్నారు.అనంతరం కమాండెంట్ క్వార్టర్ గార్డ్ వద్ద గౌరవ వందనం స్వీకరించారు. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కిస్తారం, గొల్లపల్లి మరియు పమేడ్ ప్రాంతాలలో మోహరించిన బెటాలియన్‌కు చెందిన వివిధ శిబిరాల సైనికులు క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం, బెటాలియన్ ప్రధాన కార్యాలయంలో మరియు అన్ని శిబిరాలలో సైనికుల కోసం 'బడా ఖానా' (సామూహిక విందు)ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ బెటాలిన్ దళ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



## వాసవి క్లబ్ బోడుప్పల్ విశిష్ట సేవలు అందించిన వారికి ఉగాది పురస్కారాలు

బోడుప్పల్, మార్చి 20 (ప్రజాతీర్పు)

వాసవి క్లబ్స్ బోడుప్పల్ వారి ఆధ్వర్యంలో తెలుగు నూతన సంవత్సరం శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాదిని పురస్కరించుకొని వాసవి క్లబ్ బోడుప్పల్ ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలుపుతూ ఏడుగురు కీ విశిష్ట సేవలు వివిధ రంగాల్లో సేవలు చేసినందుకు విశిష్ట అతిథులను సన్మానము మరియు ఉగాది పురస్కారాలు అందించడం జరిగింది వీరిలో కొండ ధనపాల్ ఏ ఫ్రీడమ్ ఫైటర్ బెస్ట్ డిస్ట్రిక్ట్ హెడ్మాస్టర్ విహెచ్పి సెక్రెటరీ నిజామాబాద్ డిస్ట్రిక్ట్.. అయోధ్య ఉద్యమ సమయంలో 30 గ్రామాల బాధ్యతలు విశిష్ట సేవలో ఈ పురస్కారం అందించడం జరిగింది,పోగుల నరసింహారెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ బోడుప్పల్ సర్కిల్ ఎక్స్ కార్పొరేటర్ బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్. రాజకీయ రంగంలో విశిష్ట సేవలకు గాను పురస్కారం ప్రదానం చేయబడింది వారి కృషి నిరంతరం కొనసాగాలని ఆకాంక్షిస్తున్నాము. జూలూరు రామకృష్ణ స్పాంటేనియస్ పోయెట్ కొటేషన్ చక్రవర్తి ఫాస్ట్ ప్రెసిడెంట్ ఆఫ్ వాసవి క్లబ్ కొత్తపేట,ఆసు కవిత్వంలో విశిష్ట సేవలకు గాను పురస్కారం ప్రధానం చేయబడింది.జూలూరు గోపికృష్ణ కొటేషన్ చక్రవర్తి ఫాస్ట్ జోన్ చైర్మన్ విసిఐ డిస్ట్రిక్ట్ వి 102ఏ,ఆసు కవిత్వంలో విశిష్ట సేవలు గాను పురస్కారం ప్రదానం చేయబడింది. శ్రీమతి ఉమా కార్తీక ఆర్జె ఇన్స్పిరేషన్ హాండ్స్ ఫౌండర్ అండ్ చైర్పర్సన్ ...ఒంటరి మహిళల అభ్యున్నత కోసం విశిష్ట సేవలకు గాను పురస్కారం ప్రదానం చేయబడింది.మడిపడికే రాజు ఫౌండర్ ఆఫ్ వి బి జి ఎం ఎం ఫౌండర్ అండ్ చైర్మన్ వాసవి గోల్డెన్ డైమండ్స్ చైర్పర్సన్ వాసవి వెంచర్స్ చైర్మన్ ఫౌండర్ అండ్ చైర్మన్ ఆఫ్ వైశా ఎచీవర్స్ అవార్డ్స్... వ్యాపారంగంలో విశిష్ట సేవను పురస్కారం ప్రధానం చేయబడింది వారి కృషి నిరంతరం కొనసాగాలని ఆకాంక్షిస్తున్నాము. శ్రీమతి డాక్టర్ సిద్ధి స్వాతి హెల్పింగ్ హాండ్స్ సేవా ఫౌండేషన్ , ఫౌండర్ అండ్ చైర్పర్సన్ ఐవిఎఫ్ స్టేట్ పిఆర్ఓ . సేవా రంగంలో విశిష్ట సేవ లకు గాను ఈ పురస్కారం ప్రధానం చేయబడింది వారి కృషి నిరంతరం కొనసాగాలని ఆకాంక్షిస్తున్నాము. పైన పేర్కొన్న అతిథులందరికీ ఉగాది పరిష్కారాలు అందించడం మరియు వారిని సన్మానించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి విచ్చేసిన అతిథులకు మరియు వాసవి క్లబ్ కుటుంబ సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాము మీ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఇలానే ఉండాలని కోరుకుంటున్నాము ఆ వాసవి మాత ఆశీస్సులు మీ అందరి కుటుంబాలపై ఉండాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధి రాజేందర్, పసుపునూరి శ్రీనివాస్ గుప్తా, అప్పన సుబ్రహ్మణ్యం, మంతెనగౌడ్ రాజేష్, గంజి శ్రీనివాస్, పట్కరిరాజేష్, గుండా రామ సతీష్ మరియు వాసవి క్లబ్ కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కరీంనగర్ బల్దియాపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిన్న చూపు

### బిజెపి కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ ప్రవీణ్ రావు

(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) మార్చి 20



కరీంనగర్ బల్దియాలపై కాంగ్రెస్ ప్రభుత్వం నిధుల కేటాయింపు విషయంలో చిన్న చూపును చూసిందని, దీంతో అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు విషయంలో పట్టణ ప్రజలకు తీరని అన్యాయం జరగనుందని బిజెపి కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్, కరీంనగర్ కార్పొరేటర్ బోయిన్ పల్లి ప్రవీణ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. నిండు అసెంబ్లీ సాక్షిగా అబద్దాల అంకెలతో కూడిన బడ్జెట్‌ను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని అన్నారు. కేటాయింపులకు వాస్తవ పరిస్థితికి పొంతన లేకుండా అత్తెసరు నిధులను ఆయా శాఖలకు కేటాయించారనే బాధను వ్యక్తం చేశారు. కొత్త ప్రాజెక్టులు, గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చే చిత్తశుద్ధి ఈ ప్రభుత్వానికి లేదనేది ఈ కేటాయింపులతో తేటతెల్లశీ అయిందన్నారు. ముఖ్యంగా విద్యకు సంబంధించి యంగ్ ఇండియా స్కూల్ లకు గతంలో మాదిరిగానే నిధులు కేటాయించారని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో మాటలకు చేతలకు పొంతన లేనివిధంగా నిధుల ప్రస్తావనను ఆర్థిక మంత్రి వినిపించారన్నారు. నేత కార్మికులకు ఈసారి తక్కువ బడ్జెట్ కేటాయించడం వల్ల సిరిసిల్ల కరీంనగర్ జిల్లాలోని చేనేత కార్మికులకు తీరని అన్యాయం జరుగుతుందని ప్రవీణ్ రావు పేర్కొన్నారు..

## ఈద్-ఉల్-ఫితర్ పవిత్ర రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

సిద్దిపేట మర్చి 20 (ప్రజాతీర్పు )



– ఈద్–ఉల్–ఫితర్ పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులకు రాష్ట్ర మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు శుభాకాంక్షలు తెలిపారు. పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ గొప్ప మాసంలో కఠోర ఉపవాస దీక్షలకు రంజాన్ ఒక ముగింపు వేడుక అని తెలిపారు.ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే అతిపెద్ద గొప్ప పండుగల్లో ఒకటి రంజాన్ అని కొనియాడారు. చెడు భావనల్ని, అధర్మాన్ని, ద్వేషాన్ని రూపుమాపే గొప్ప పండుగ రంజాన్ అని అన్నారు.ఈ పవిత్ర మాసం దీక్షలు , ప్రేమ, దయ సౌభ్రాతృత్వ గుణాలను పంచుతుందని పేర్కొన్నారు.గంగా జమునా తెహజీబ్‌కు తెలంగాణ ప్రతీక అని అన్నారు. లౌకికవాదం, మత సామరస్య పరిరక్షణలో తెలంగాణ, దేశానికే ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. అల్లా దయతో రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ప్రార్థిస్తున్నాను అని అన్నారు.ఈ పండుగ మానవాళికి ఇచ్చే సందేశమని పేర్కొన్నారు. కుల మతాలకతీతంగా ఒకరి పండుగలను మరొకరు సోదర భావంతో కలిసిమెలిసి జరుపుకునే సంస్కృతి మన తెలంగాణ వారిది అని అన్నారు.ముస్లిం సోదరులు చేసే ప్రార్థనలు సఫలం కావాలని, అల్లాహ్ దీవెనలతో రాష్ట్ర ప్రజలకు సకల శుభాలు కలగాలని ఆయన ఆకాంక్షించారు.

# 22న సీఎం అనుముల రేవంత్ రెడ్డి పర్యటన

- ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి
- అడిషనల్ డీజీపీ మహేష్ భగవత్, ఐజి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ కే. హైమావతి,,

సిద్దిపేట మర్చి 20 (ప్రజాతీర్పు )



శుక్రవారం నంగునూరు మండలంలోని నర్మెట్టలో ఈనెల 22వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి ప్రారంభించనున్న ఫ్యాక్టరీ లో అడిషనల్ డీజీపీ మహేష్ భగవత్, ఐజి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ కే. హైమావతి, కమిషనర్ ఆఫ్ పోలీస్ సాధన రష్మి పెరుమాళ్, ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, పలువురు అధికారులు పర్యటించి కార్యక్రమం నిర్వహించనున్న సభా ప్రాంగణం, వాహనాల పార్కింగ్ ఏర్పాట్లు, హెలిప్యాడ్ ఏర్పాటు చేసే ప్రదేశాలను పరిశీలించి తగిన సూచనలు చేశారు. ఈ మేరకు ప్రజా పాలనలో రైతు మహోత్సవం నిర్వహిస్తున్న ప్రదేశంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ నిర్వహణకు తగిన ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు. పెద్ద సంఖ్యలో రైతులు మరియు ప్రజలు హాజరయ్యే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకొని పార్కింగ్, రాకపోకలు, భద్రతా ఏర్పాట్లు సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ యాజమాన్యం అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సిద్ధిపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను, రాజగోపాల్‌పేట ఎస్ఐ వివేక్ పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులు మరియు రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ 22వ తేదీ నాడు ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా అధికారిక పాసులను జారీ చేయడం జరుగుతుందని, హెలిప్యాడ్, ముఖ్యమంత్రి కాన్వాయ్, ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం, స్టాళ్ల సందర్శన, ఫ్యాక్టరీ పైలాన్ ఆవిష్కరణ, వివిధ నిర్మాణాల ప్రారంభోత్సవ శిలాఫలకాలను ఆవిష్కరించి బహిరంగ సభలో పాల్గొంటారని అన్నారు. ముఖ్యమంత్రి పర్యట పర్యటన వివిధ స్థాయిలలో విధులను కేటాయించిన అధికారులు మాత్రమే ఉండి ఆయా శాఖలకు కేటాయించిన విధులను తూచా తప్పకుండా పగడ్బందీగా నిర్వహించాలని అన్నారు. ప్రజలకు సరిపడు మరుగుదొడ్లు, త్రాగునీరు వసతి కల్పించాలని, పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని, విద్యుత్ సౌకర్యం, సౌండ్ సిస్టం, అంబులెన్స్ లు, ఫైర్ ఇంజన్, వైద్య శిబిరం, పార్కింగ్, విద్యుత్ సరఫరా ఏర్పాట్లు ప్రాపర్ గా చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట హుస్నాబాద్ ఆర్డీవోలు సదానందం, రామ్మూర్తి, ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ మేనేజర్ శ్రీకాంత్, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, డిపిఓ రవీందర్, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ధనరాజ్, విద్యుత్, ఆర్డబ్ల్యూఎస్, ఫుడ్ సేఫ్టీ, వ్యవసాయ, ఉద్యానవన, ఐ అండ్ పిఆర్, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నెరవేర్చని రాష్ట్ర ప్రభుత్వం హామీలను తక్షణమే అమలు చేయాలి...

- అదనపు కలెక్టర్ రాజాగౌడ్ కు వినతిపత్రం అందజేత...
- జిల్లా బి జె పి అధ్యక్షుడు డా. రాచకొండ యాదగిరి బాబు.

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) మార్చి 20.**



రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇవ్వడం జరిగింది. కానీ, వాటిలో ఏ ఒక్క హామీ కూడా ఇప్పటివరకు పూర్తిగా అమలు చేయలేదు. ముఖ్యంగా యువతకు జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి, వృద్ధాప్య, వితంతు మరియు దివ్యాంగుల పెన్షన్లను, మహిళలకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, పేదలకు గృహ నిర్మాణ పథకం, రైతులకు రైతు భరోసా, భూ సమస్యల పరిష్కారం వంటి అనేక హామీలు ఇప్పటివరకు అమలు కావడం లేదు. ప్రభుత్వం మీద నమ్మకం పెట్టుకొని ఓటు వేసిన ప్రజలు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర నిరాశ వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలోని అన్ని మండలాలలో, గ్రామాలలోని రైతులు తీవ్ర ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా సమయానికి అందకపోవడంతో రైతులు పెట్టుబడులకోసం అప్పులపై ఆధారపడవల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. వృద్ధాప్య, వితంతు మరియు దివ్యాంగులకు ప్రభుత్వం అందించే ఆసరాపెన్షన్లు అర్హులైన లబ్దిదారులకు అందడంలేదు. జిల్లాలో మండలాలలో దరఖాస్తు చేసుకున్న అనేక మంది వృద్ధులు, వికలాంగులు మరియు ఒంటరి మహిళలకు ఇప్పటి వరకు పెన్షన్లు మంజూరు కావడం లేదు. అర్హులైన అభ్యర్థులందరి దరఖాస్తులను వెంటనే ఆమోదించి, వారికి పెన్షన్లు అందించాలని కోరుతున్నాను. పేదలకు ప్రభుత్వం ప్రకటించిన గృహ నిర్మాణ పథకం క్రింద అర్హులైన లబ్దిదారులకు వెంటనే ఇల్లు మంజూరి చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని మనవి చేస్తున్నాము. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన భూ భారతి, రెవెన్యూ సదస్సుల్లో ప్రజలు దరఖాస్తులు సమర్పించినప్పటికి వారి సమస్యలు ఇంకను పరిష్కారం కాలేదు. ఆ దరఖాస్తులను తక్షణమే పరిష్కరించి ప్రజలకు న్యాయం చేయాలని కోరుతున్నాము. గ్రామాల్లో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా పారిశుద్ధ్య నిర్వహణ, మౌళిక సదుపాయాలు మరియు వీధి దీపాలు వంటి ప్రాథమిక సదుపాయాలు సరిగా అందడం లేదు. అలాగే, నివాస మరియు ఆదాయ, కుల ధృవీకరణ పత్రాల జారీ జారీలో తీవ్ర జాప్యం జరుగుతుంది. అనేక ప్రభుత్వ పథకాలకు ఈ పత్రాలే ప్రామాణికం కావడంతో నిర్ణీత సమయంలో పత్రాలను జారీ చేసి అర్హులు నష్టపోకుండా చూడాలి. పై సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి జిల్లా మరియు మండల పరిధిలోని

అన్ని ప్రజా సమస్యలను పరిష్కరించాలని మనవి చేయుచున్నాను. జగిత్యాల జిల్లాకు కేటాయించిన కేంద్రీయ విద్యాలయం భవన నిర్మాణానికి చల్గల్ వ్యవసాయ క్షేత్రంలోని స్థాలంతరి సంస్థకు చెందిన 10 ఎకరాల భూమిని వెంటనే కేటాయించాలి. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు వడ్డేపల్లి శ్రీనివాసన్,నలవల తిరుపతి, పిల్లి శ్రీనివాస్, డాక్టర్ అనుపరావు గారు, డాక్టర్ పుప్పాల శ్రీనివాస్ గారు, జిల్లా ఉపాధ్యక్షులు పెద్ద గంగారం, మ్యాదరి అశోక్, తుకారం గౌడు, జిల్లా కార్యాలయ కార్యదర్శి జూం బర్తి దివాకర్, జిల్లా కార్యదర్శులు పాత రమేష్, బెజ్జారపు లవన్, కస్తూరి లక్ష్మీనారాయణ, జిల్లా కోశాధికారి సుంకేట దశరథరెడ్డి, భూమి రమణ, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సుంచు సురేష్,జిల్లా ఐటి సెల్ బడుగు భూమేష్, మండల అధ్యక్షులు ఇట్నేని రమేష్,పంచర విజయ్,పట్టణ అధ్యక్షులు బొడ్ల రమేష్, కౌన్సిలర్లు సిరిపురం శ్రీనివాస్, గట్టపెల్లి జ్ఞానేశ్వర్, దొనకెల్ల నవీన్ శిరీష, తిరుమల వాసు, ధర్మపురి వేణుస్వరూప, కోయల్ కార్ లింగేశ్వర్ ప్రవంతి,పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముదరాజు, సిరికొండ రాజన్న, పట్టణ ఉపాధ్యక్షులు ఇట్యాల రాము, మరిపెల్లి సాగర్, సీనియర్ నాయకులు ఏనుగు ముత్యం రెడ్డి, కస్తూరి సత్యం, మరిపెల్లి సత్యం, గుంటుక సదాశివ్, గంగుల కొమురెల్లి, ఓరుగంటి చందు, మామిడాల కవిత రాజగోపాల్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘూలేలాల్ జీ స్ఫూర్తితో "సింధీ"లకు ప్రత్యేక గుర్తింపు

- వ్యాపార, పారిశ్రామిక, సేవా రంగాల్లో ముందున్న సింధీ సమాజం
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

**(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) మార్చ్ 20**

భారతదేశంలోనే కాక ప్రపంచవ్యాప్తంగా వ్యాపించి ఉన్న ప్రాచీన, సాంస్కృతికంగా సమృద్ధి చెందిన సమాజం సింధీలదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. దేశ విభజన సమయంలో సింధీ సమాజానికి విపరీతమైన నష్టం జరిగినా, ఝూలేలాల్ జీ స్ఫూర్తితో, ఆయన చూపిన బాటలో నడుస్తూ ప్రత్యేక గుర్తింపును తిరిగి తెచ్చుకుంటూ తమ సంప్రదాయాలను కొనసాగిస్తున్న ఘనత సింధీ సమాజానిదేనని పేర్కొన్నారు. శుక్రవారం సింధీల ఆర్యాధ్య దైవం ఝూలేలాల్ జయంతి. తెలుగు వారికి ఉగాది పర్వదినం మాదిరిగానే ఝూలేలాల్ జయంతి రోజే సింధీలు నూతన సంవత్సర వేడుకలు జరుపుకుంటారు. ఈ సందర్భంగా సింధీ సామాజిక వర్గం వారంతా కరీంనగర్ లోని గాంధీ రోడ్ వైశ్యా భవన్ సమీపంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. ఈ వేడుకలకు కేంద్ర మంత్రి బండి సంజయ్ హాజరయ్యారు. సింధీ యువకులు, మహిళలు ఉల్లాసంగా, ఉత్సాహంగా నృత్యం చేయగా, వారితో కలసి బండి సంజయ్ సైతం డ్యాన్సు చేశారు. అనంతరం సింధీలు నిర్వహించిన బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సింధీ సామాజికవర్గాన్ని ఉద్దేశించి ఒక ప్రకటన విడుదల చేశారు. తెలుగు వారికి ఉగాది పర్వదినం ఎంతటి ప్రాధాన్యత ఉందో, సింధీ సమాజానికి ఈరోజు అంతటి ప్రాధాన్యత ఉందని అన్నారు. సింధీ సమాజానికి దైవ రక్షకుడు, సింధీ ప్రజల ఆరాధ్య దైవం, మార్గదర్శకుడైన భగవాన్ ఝూలేలాల్ జీ జయంతి అన్నారు. ఆ మహానుభావుడు పుట్టిన రోజునే సింధీ సమాజమంతా నూతన సంవత్సర వేడుకలు జరుపుకుంటోంది. ఈ వేడుకలనే "చేటీ చంద్" పర్వదినంగా భావిస్తూ సింధ్ సమాజం పండుగ జరుపుకోవడం సంతోషంగా ఉందని సంజయ్ పేర్కొన్నారు. " దేవుడు ఒక్కరే, మానవత్వం ఒక్కటే" అని చెప్పిన ఝూలేలాల్ జీ జీవితం ధైర్యం, ఐక్యత, అన్యాయానికి వ్యతిరేకంగా విశ్వాసానికి ప్రతీకగా నిలిచిందని కొనియాడారు. కష్టకాలాల్లో ఇబ్బందులు ఎదురైనా అంతిమంగా సత్యమే గెలుస్తుందని, ఆ విశ్వాసమే మార్గాన్ని చూపుతుందని ఝూలేలాల్ జీ ఇచ్చిన సందేశం అన్ని మతాల కులాల ప్రజలందరికీ అనుసరణీయం అన్నారు. అన్ని మతాలను గౌరవించాలని, న్యాయం కోసం ధైర్యంగా నిలబడాలనే ఝూలేలాల్ జీ సందేశం చిరస్మరణీయం. ఝూలేలాల్ జీ బోధనలు నేటికీ ప్రేరణగా నిలుస్తోంది. "చేటీ చంద్" కేవలం పండుగ మాత్రమే కాదు. సింధీ సమాజ ధైర్యం, పునర్నిర్మాణం, ఆత్మవిశ్వాసానికి, సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా మంత్రి బండి సంజయ్ అభివర్ణించారు.

## ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాల కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ రవి మాదిగ

- కల్వకోలు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు
- ప్రజా పాలన 99 రోజుల ప్రణాళికలో భాగంగా ఘనంగా నిర్వహణ

**(వై యాదగిరి మహేశ్వరం ప్రజా తీర్పు రిపోర్టర్)... మార్చి 20**



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం కల్వకోలు గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ రవి, మండల ఇంచార్జ్ ఎస్సిఆర్పి,ఏపీఎం, సురేష్, ఎంజైరేగ్స్ ఈసీ ఆదిత్య పాల్గొని లబ్ధిదారులతో కలిసి గృహప్రవేశం నిర్వహించారు. అలాగే ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ శ్రీనివాస్,వార్డ్ సభ్యులు తిరుమల యాదయ్య,శిరీష,మహేందర్,కొండని గీత మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ప్రభుత్వం అందించిన ఇండ్లతో సంతోషం వ్యక్తం చేస్తూ,తమ కుటుంబాలకు సురక్షిత నివాసం కల్పించినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## పవిత్ర రంజాన్ సందర్భంగా జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ ప్రతిమా సింగ్

**మెదక్, మార్చి 20 (ప్రజా తీర్పు ):**



రంజాన్ మాసం క్రమశిక్షణ, దాతృత్వం, మత సామరస్యానికి ప్రతీక అని పేర్కొన్నారు. నెల రోజుల పాటు అత్యంత భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలు ఆచరించి, ప్రార్థనలు నిర్వహించిన ముస్లిం సోదరులకు ఈ పండుగ ఆనందాన్ని, ఆరోగ్యాన్ని చేకూర్చాలని శుక్రవారం ఒక ప్రకటనలో ఆకాంక్షించారు.

# నూతన దేవదాయ శాఖ కమిటీని సన్మానించిన సర్పంచ్ బండారి లింగం ముదిరాజ్

**(వై యాదగిరి మహేశ్వరం ప్రజా తీర్పు రిపోర్టర్) మార్చి 20**

మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో నూతన సంవత్సర ఉగాది పండుగ రోజున నూతన ఆలయ కమిటీ వేయడం జరిగింది గత రెండు సంవత్సరాలుగా దేవాలయానికి సేవలందిస్తున్న అమీర్పేట యాదగిరి ముదిరాజ్ మరొక్కసారి ఆ యొక్క భగవంతుని ఆశీస్సులతో భగవంతునికి సేవ చేసుకునే అవకాశం వచ్చిందని దీనికి సహకరించిన గ్రామ ప్రజలకు మరియు పెద్దలకు మాజీ సర్పంచులకు ఎంపిటిసిలకు ప్రస్తుతం గ్రామ సర్పంచ్ బండారి లింగం కి మరియు ఉప సర్పంచ్ వార్డు సభ్యులకి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తూ ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ యొక్క కమిటీ లో భాగంగా దేవాదాయ శాఖ అధ్యక్షులు అమీర్పేట యాదగిరి, ఉపాధ్యక్షులు యాదగిరి నరసింహ, ప్రధాన కార్యదర్శి మహేశ్వరం రాజేష్, కోశాధికారి బొమ్మ దేవేందర్, కార్యవర్గ సభ్యులు జెల్లా



బాలరాజ్, కొమ్మెర రఘుపతి రెడ్డి, బూర్గుల నవీన్ కుమార్, పోగుల మల్లేష్, గాజులపల్లి నరసింహ, తోట్ల నరసింహ, రాసుల రాఘవేందర్, యాదగిరి రాజు, ఆయిల మహిపాల్ గౌడ్, గణపురం రాజు, మల్లెల శరత్ రెడ్డి, కుండే ఈశ్



## పేదల సొంతింటి కలను నిజం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**(వై యాదగిరి మహేశ్వరం ప్రజా తీర్పు) 0 20**

మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు ఘనంగా నిర్వహించారు. వన్నాడ కనకమహాలక్ష్మి మరియు లేటు కృష్ణయ్య కుటుంబాలకు చెందిన ఇళ్లను మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ శాఖ అధ్యక్షుడు మన్సాన్పల్లి వెంకటేష్ గౌడ్,గ్రామ ఇందిరమ్మ కమిటీ అధ్యక్షుడు ఆవుల రఘుపతి ఆధ్వర్యంలో నిర్వహించారు. లబ్ధిదారులు ఇంట్లో ప్రత్యేక పూజలు నిర్వహించి సాంప్రదాయబద్ధంగా గృహప్రవేశం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన గ్రామశాఖ అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, గూడు లేని పేదలకు సొంతింటి కలను నెరవేర్చుతున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. పేదల జీవితాల్లో ఆనందాన్ని నింపే విధంగా ప్రభుత్వం పథకాలను అమలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ఆవుల యాదయ్య,వన్నాడ దర్శన్ గౌడ్,కమ్మరి యాదయ్య,గ్రామపంచాయతీ 8వ వార్డు సభ్యులు వన్నాడ శ్రీశైలం గౌడ్,మన్సాన్పల్లి రాజు గౌడ్,కడల వెంకటేష్,మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ.



## పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగను సన్మానించిన బూర్గుల రాజు

బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మాజీ వార్డు సభ్యులు

**(వై యాదగిరి మహేశ్వరం ప్రజా తీర్పు రిపోర్టర్)...మార్చి.20**

మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ వార్డు సభ్యులు బూరుగుల రాజు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి మాదిగ జాతి కోసం మీ పోరాటం దేశ చరిత్రలో నిలుస్తుందని బూరుగుల రాజు పేర్కొన్నారు.

## మహేశ్వరంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు

ఎంపీడీవో శైలజా రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమం

**(వై యాదగిరి మహేశ్వరం ప్రజా తీర్పు రిపోర్టర్)... మార్చి.20**



మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వ ప్రజాపాలన 99 రోజుల ప్రణాళికలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల నూతన గృహ ప్రవేశాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి మహేశ్వరం మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) శైలజా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులతో కలిసి గృహ ప్రవేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శైలజా రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం పేదల గృహ స్వప్నాన్ని నెరవేర్చేందుకు కట్టుబడి ఉందని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి గృహ వసతి కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల గృహ నిర్మాణ ఏఈ వెంకటేశ్వర్లు,అసిస్టెంట్ ఏఈ చైతన్య,గ్రామపంచాయతీ కార్యదర్శి సుజాత,సర్పంచ్ మునగపాటి నవీన్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్,శివగంగ ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు స్వర్ణగంటి సుభాష్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బంగారుగళ్ల లాజర్,సేవాదళ్ అధ్యక్షులు గదగూటి హరికృష్ణ ముదిరాజ్,ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా,గ్రామపంచాయతీ సభ్యులు మరియు గ్రామ యువకులు పాల్గొన్నారు.

## మెదక్ జిల్లాలో జూదంపై టాస్క్ ఫోర్స్ పోలీసుల ఉక్కుపాదం

**మెదక్, మార్చి 20 (ప్రజా తీర్పు ):**

మెదక్ జిల్లా చిల్పిచేడ్ మండలం సిలంపల్లి గ్రామ శివారులోని డంప్యార్డు సమీపంలో అక్రమంగా జూదం ఆడుతున్న వారిపై టాస్క్ ఫోర్స్ పోలీసులు ఆకస్మిక దాడి నిర్వహించి నలుగురిని అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ బృందం సంఘటనా స్థలానికి చేరుకుని జూదం ఆడుతున్న వారిని అదుపులోకి తీసుకున్నారు. అరెస్ట్ అయిన వారిలో వెంకటాపురం లక్ష్మణ్, జుకంటి లోకయ్య, మన్నె ప్రసాద్, యల్లయ్య భూమ్ రెడ్డి ఉన్నారు. ఈ ఘటనలో రాకేష్, పెద్దొల్ల సుధాకర్ రెడ్డి పరారీలో ఉండగా, సంఘటనా స్థలం నుండి రూ. 4,750 నగదు మరియు 5 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు చిల్పిచేడ్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. జిల్లాలో ఎక్కడైనా జూద కార్యకలాపాలు నిర్వహించినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. ప్రజలు ఇలాంటి కార్యకలాపాలపై సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని కోరారు.

# రేవంత్ రెడ్డి... బీఆర్ఎస్ తో కుమ్మక్కైంది మీరా...నేనా?

- బీఆర్ఎస్ తో కుమ్మక్కైంది మీరు, మాపై బురద చల్లుతారా?
- డ్రగ్స్ కేసులో కొండను ఎలుకను పట్టినట్లుగా రేవంత్ రెడ్డి తీరు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

**(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) మార్చ్ 20**



బీఆర్ఎస్ తో తాను కుమ్మక్కయ్యానంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నిప్పులు చెరిగారు. "రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ తో కుమ్మక్కైంది మీరా...నేనా? డ్రగ్స్, ఈ ఫార్ములా రేసు కేసులో కేటీఆర్ ను అరెస్ట్ చేయనిది ఎవరు? ఫోన్ ట్యాపింగ్, విద్యుత్ కొనుగోళ్ల కేసీఆర్ ను అరెస్ట్ చేయనిది ఎవరు? రూ.లక్ష కోట్ల కాళేశ్వరం అవినీతిని రూ.9 వేల కోట్లకే పరిమితం చేసింది ఎవరు? కరీంనగర్ మున్సిపల్ మేయర్ పదవి కోసం బీఆర్ఎస్ ఎమ్మెల్యేకు ఫోన్ చేసి బేరసారాలాడింది ఎవరు?"అంటూ ప్రశ్నించారు. కేసీఆర్ సర్కార్ ను గద్దె దించేందుకు కేసులు, జైళ్లకు వెనుకంజ వేయకుండా పోరాడింది ఎవరో ప్రజలకు తెలియదా? అని అన్నారు. ఏది పడితే అది మాట్లాడితే చెల్లుతుందనుకుంటే పొరపాటు అని అన్నారు.శుక్రవారం కరీంనగర్ లోని మమత థియేటర్ లో కరీంనగర్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సునీల్ రావు, జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి సహా బీజేపీ కార్పొరేటర్లు, కార్యకర్తలతో కలిసి బండి సంజయ్"దురంధర్ 2" సినిమాను వీక్షించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్ పై స్పందించారు. అనంతరం బండి సంజయ్ బీఆర్ఎస్ తో కుమ్మక్కయ్యారంటూ సీఎం చేసిన వ్యాఖ్యలను మీడియా ప్రస్తావించగా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నేను వాస్తవాలు మాట్లాడుతుంటే... బీఆర్ఎస్, బండి సంజయ్ ఒక్కటే మాట్లాడుతున్నడు. ప్రజలెవరూ నమ్మరు. ఎందుకంటే రేవంత్ రెడ్డి కంటే ఎక్కువగా బీఆర్ఎస్ తో పోరాడింది నేను. రెండు సార్లు జైలుకు వెళ్లింది నేను. బీఆర్ఎస్ పై పోరాటాలు చేసి జైలుకు పోయింది మా బీజేపీ కార్యకర్తలు. డ్రగ్స్ కేసు గురించి మాట్లాడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి... డ్రగ్స్ కేసుపై విచారణ చేసి అకున్ సబర్వాల్ ఐపీఎస్ నివేదిక ఇచ్చారు కదా? డ్రగ్స్ సూత్రధారులెవరో ఆ రిపోర్ట్ లో ఉంది కదా? మరి ఆ రిపోర్ట్ ఏమైంది? ఆ నివేదికను ఎందుకు బయటపెట్టడం లేదు? ఆ రిపోర్ట్ ను ఎవరైనా మాయం చేశారా? ఒకవేళ చేస్తే ఆ వివరాలు ఎందుకు బయటపెట్టడం లేదు? డ్రగ్స్ సూత్రధారులను అరెస్ట్ చేయకుండా, కేసీఆర్ కుటుంబాన్ని అరెస్ట్ చేయకుండా కొండను తవ్వి ఎలుకను పట్టినట్లుగా ఒకరిద్దరిని పట్టుకుని గొప్పలు చెప్పుకోవడం సిగ్గు చేటు అని ధ్వజమెత్తారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో ప్రభాకర్ రావును విదేశాలకు పారిపోయేలా చేసింది మీరు కాదా? ప్రభాకర్ రావుకు బెయిల్ వచ్చేందుకు సుప్రీంకోర్టులో మీ లాయర్లు సరైన వాదనలు విన్పించకుండా చేసింది నిజం కాదా? అని నిలదీశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భాష హుందాగా ఉండాలి. ప్రజాస్వామ్యబద్ధంగా గెలిచి వచ్చానంటే ప్రజలు సంతోషిస్తారు. అంతేకానీ తొక్కుకుంటూ వచ్చానని సీఎం చెబుతుంటే ఏమనుకోవాలి? కాంగ్రెస్ లో ఎంతో మంది సీనియర్లున్నా... వాళ్లందరినీ తొక్కుకుంటూ సీఎం పదవి చేపట్టావని అనుకోవాలా? అసమ్మతి మీటింగ్ లు పెడుతున్న కాంగ్రెస్ నేతలను తొక్కుకుంటూ వెళతానని చెప్పదల్చుకున్నావా?

డ్రగ్స్ కేసులో కేసీఆర్ కుటుంబాన్ని ఎందుకు అరెస్ట్ చేయడం లేదు? ఈ ఫార్ములా రేసు కేసులో కేటీఆర్ ను ఎందుకు అరెస్ట్ చేయడం లేదు? విద్యుత్ కొనుగోళ్ల అక్రమాలపై కమిషన్ నివేదిక ఇచ్చినా... ఆ నివేదికను తొక్కిపెట్టి కేసీఆర్ ను ఎందుకు అరెస్ట్ చేయడం లేదు? రూ.లక్ష కోట్ల అవినీతి జరిగిందని మీరే చెప్పి కేవలం అన్నారం, సుందిళ్ల, మేడిగడ్డకు సంబంధించి రూ.9 వేల కోట్ల అవినీతిపైనే విచారణ జరపాలని చెప్పింది మీరు కాదా? అసలు సీబీఐ విచారణ జరపాలని చెబుతున్న మీరు అందులో ఏమని రాశారో చెప్పే దమ్ముందా? అని మండిపడ్డారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ కార్పొరేటర్లకు రూ.3 కోట్లు, కియా కారు ఇస్తామని మీరు ఆఫర్ ఇచ్చింది నిజమా కాదా? ఇదే విషయంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేకు స్వయంగా సీఎం ఫోన్ చేసి మాట్లాడింది నిజమా కాదా? మూడు కోఆప్షన్ పదవులను, డిప్యూటీ మేయర్ పదవి ఇస్తానని ఆఫర్ ఇచ్చిం మీరు కాదా? మీరా నా గురించి మాట్లాడేది. బీఆర్ఎస్ తో కుమ్మక్కైంది మీరు కాదా? కేసీఆర్ కుటుంబం వేధించింది మమ్ముల్ని. ప్రజల కోసం పోరాడుతుంటే మమ్ముల్ని అర్ధరాత్రి గుంజుకుపోయి అరెస్ట్ చేసింది. అయినా వెనుకాడకుండా బీఆర్ఎస్ మెడలు వంచింది మేం... దుబ్బాకలో, హుజూరాబాద్, మునుగోడు ఎన్నికల్లో కాంగ్రెస్ కు డిపాజిట్లు కూడా రాలేదు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్ రెండు సీట్లకే పరిమితమైంది. నేను బీఆర్ఎస్ ప్రభుత్వంపై కసితో పోరాడిన. 150 రోజులు ఎండనక, వాననక 1600 కి.మీలు పాదయాత్ర చేసింది నేను. నాపై బట్టకాల్చి బురద చల్లాలని అనుకుంటారా?

ఐదు రాష్ట్రాల ఎన్నికల కోసం తెలంగాణ నుండే కాంగ్రెస్ పార్టీకి డబ్బు సంచులు పోతున్నాయి. కర్నాటక ప్రభుత్వం డబ్బులు పంపబోమని చేతులెత్తేసింది. డీకే శివకుమార్ కు సీఎం పదవి ఇస్తానని ఇవ్వకపోవడంతో ఆయన డబ్బులు పంపడం ఆపేశారు. ఇప్పుడు ఎన్నికల సొమ్ము అంతా తెలంగాణ నుండే కాంగ్రెస్ నేతలు పంపుతున్నారు. అదంతా ప్రజల సొమ్మే అని ఆరోపించారు.బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డితో ల్యాండ్ డీలింగ్ సెట్ కాకపోవడంతో.... డ్రగ్స్ కేసులో ఆయనను అరెస్ట్ చేశారు. ఆరోజు ఫాంహౌజ్ లో డ్రగ్స్ దొరికింది నిజమే కావొచ్చు. కానీ దాని వెనుక కథ వేరే ఉంది. అయినా రెండేళ్లలో కనీసం ఈ డ్రగ్స్ కేసు అయినా పట్టుకున్నారు. కానీ రెండేళ్లుగా హైదరాబాద్ శివారులోని ఫాంహౌజ్ లలో విచ్చలవిడిగా డ్రగ్స్ పార్టీలు కొనసాగుతున్నాయి. అసలు దీనికి సూత్రధారులెవరో అకున్ సబర్వాల్ చాలా స్పష్టంగా నివేదికలో పొందుపర్చారు. మరి ఆ నివేదికను ఎందుకు బయటపెట్టడం లేదు? ఆ నివేదిక ఆధారంగా కేసీఆర్ కుటుంబాన్ని ఎందుకు అరెస్ట్ చేయడం లేదు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కేసీఆర్ కుటుంబాన్ని అరెస్ట్ చేసే దమ్ము లేదని బహిరంగంగా ఒప్పుకుని ముక్కు నేలకు రాస్తే... మేం వాళ్ల సంగతి చూస్తాం అని సవాల్ చేశారు. అంకెల ఆర్భాటాలు కేటాయింపుల ప్రగల్భాలే తప్ప ప్రజలకు ఒరిగేందేమీ లేదు. ప్రజలకు చిప్ప చేతికిచ్చేలా బడ్జెట్ ఉంది. ఆర్ధిక మంత్రి బడ్జెట్ ప్రవేశపెడితే లెక్కా పత్రం ఉండాలి. కానీ ఆయన తన ప్రసంగంలో దావోస్ వెళ్లి లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చానని చెప్పడం విడ్డూరం. అర్బన్ నక్సల్స్ ఆధ్వర్యంలో నియమించిన విద్యా కమిషన్ సైతం విద్యా రంగానికి 16 శాతం నిధులు బడ్జెట్లో కేటాయించాలని నివేదిక ఇచ్చింది. కానీ 8 శాతం మాత్రమే నిధులు కేటాయించారు. విద్యారంగాన్ని పూర్తిగా నీరుగారుస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించే విద్యాశాఖకు కేటాయింపులు లేవు. విద్యా రంగ అభివృద్ధి లేదు. ఆరోగ్యశ్రీ బకాయిలు రూ.2 వేల కోట్లకుపైగా ఉన్నాయి. ఆ బకాయిలు చెల్లించడం లేదని ఆసుపత్రులకు వెళితే పేదలకు చికిత్స చేయడం లేదు. ఈ తరుణంలో బడ్జెట్ లో రూ.1100 కోట్లు మాత్రమే కేటాయించడం ఆశ్చర్యం కలిగిస్తోంది. ఆ డబ్బులు బకాయిలకే సరిపోవు. పేదలకు చికిత్స అందేదెలా? రైతు భరోసాకు రూ.18 వేల కోట్లు మాత్రమే కేటాయించడం సిగ్గు చేటు. రైతులకు రెండు విడతలు ఎగ్గొట్టేందుకు సిద్ధమైనట్లుంది. అందుకే తక్కువ నిధులు కేటాయించారు. 20 లక్షల మంది కౌలు రైతులు, దాదాపు 50 లక్షల మంది వ్యవసాయ కూలీలకు రైతు భరోసా ఏది? వాళ్లకు గాడిద గుడ్డు ఇస్తారా? రైతులు అమాయకులని అనుకుంటున్నవా? ఇకపై రైతు భరోసా సొమ్ము రైతులు ఇచ్చే అవకాశాలే లేవని బడ్జెట్లో చెప్పకనే చెప్పారు.గత ఎన్నికలకు ముందు బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన రూ.8 లక్షల కోట్ల అప్పులు తీర్చి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తానని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం అప్పులు తీర్చకపోగా...మరో 3 లక్షల కోట్ల అప్పు తేవడమే కాకుండా మరో రూ. లక్ష కోట్ల అప్పు తెస్తామని బడ్జెట్ లో చెప్పడం సిగ్గు చేటు. ఈ లెక్కన తెలంగాణ ప్రభుత్వం రూ.12 లక్షల కోట్ల అప్పుల్లో మునిగిపోయింది. ప్రజల చేతికి చిప్ప మిగలబోతోంది. ఇదే పరిస్థితి కొనసాగితే తెలంగాణ మరో శ్రీలంక కాబోతోంది. ఇంట్లోనుండి బయటకు వెళ్లే పరిస్థితి ఉండదు. ప్రజలు రోడ్డున ఎక్కడం ఖాయం. ప్రజలు తిరగబడే రోజులు రాబోతున్నాయని మంత్రి సంజయ్ హెచ్చరించారు. బడ్జెట్ ను చూస్తే 6 గ్యారంటీలకు పాడె కట్టినట్లే కన్పిస్తోంది. బడ్జెట్ లో మహిళలకు నెలకు రూ.2500లు ఊసు లేదు. తులం బంగారం, స్కూటీ లేదు. వృద్ధులకు రూ.4 వేల పెన్షన్ ప్రస్తావన లేదు. నిరుద్యోగులకు భ్రుతి లేదు. విద్యా భరోసా కార్డు లేదు. తెలంగాణ సమాజం ఆలోచించాలని సంజయ్ పిలుపునిచ్చారు.



## విద్యార్థులకు మెనూను తప్పక అమలు చేయాలి

- విద్యార్థులతో కలిసి భోజనం చేసిన అదనపు కలెక్టర్
- జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

**మెదక్, మార్చి 20 (ప్రజా తీర్పు ):**

విద్యార్థులకు మెనూ ను తప్పక అమలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అధికారులకు సూచించారు. శుక్రవారం టేక్మల్ మండల కేంద్రంలో విస్తృతంగా పర్యటించారు. ఆగ్రో సేవకేంద్రాన్ని ,గ్యాస్ గోదామును పరిశీలించారు. కేజీవీబీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేజీవీబీ పాఠశాలలో స్టోర్ రూమును,కిచెన్, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. కేజీవీబీ పాఠశాలలో చదివే విద్యార్థులకు మెనూ తప్పక అమలు చేయాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం, ఉచిత విద్యా, అందించాలని తెలిపారు. విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. ఆగ్రో సేవకేంద్రం లో పలు రికార్డులు, స్టాక్ వివరాలు పరిశీలించారు. రైతులకు అన్ని మందులు, ఎరువులు అందుబాటులో ఉంచాలని, యూరియాను త్వరిత గతిన అందించాలన్నారు. గ్యాస్ వినియోగదారులు గ్యాస్ సమస్యపై చింతించాల్సిన అవసరం లేదన్నారు. జిల్లా లో సరిపడ గ్యాస్ సిలిండర్లు ఉన్నాయన్నారు. గ్యాస్ సమస్యను సృష్టిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ముస్లిం లకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు

### మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావ్

**మెదక్, మార్చి 20 (ప్రజా తీర్పు )**



పవిత్రమైన రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లిం లకు,నియోజకవర్గ ప్రజలకు మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావ్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పవిత్ర మాసం మనుషుల మధ్య సౌహార్దం, సహనం, సేవాభావం, దాతృత్వం వంటి గొప్ప విలువలను పెంపొందించే పవిత్ర కాలమని ఆయన పేర్కొన్నారు. రంజాన్ నెలలో ముస్లిం సోదరులు ఆచరించే ఉపవాస దీక్షలు మనిషిలో ఆత్మ నియంత్రణను పెంపొందించడమే కాకుండా, సమాజంలో సమానత్వ భావనను బలపరుస్తాయని అన్నారు. పేదవారికి సహాయం చేయడం, పరస్పరం ప్రేమాభిమానాలు పెంచుకోవడం ద్వారా సమాజంలో ఐక్యత మరింత బలపడుతుందని ఆయన ఆకాంక్షించారు.ఈ పవిత్ర పండుగ ప్రతి ఇంటిలో ఆనందం, ఆరోగ్యం, శాంతి నింపాలని, ప్రజలందరికీ సుఖసంతోషాలు కలగాలని ఎమ్మెల్యే రోహిత్ రావ్ ప్రార్థించారు. రాష్ట్ర ప్రజలందరూ ఐకమత్యంతో ముందుకు సాగుతూ అభివృద్ధి పథంలో నడవాలని ఆయన కోరారు.



## ఈద్గా వద్ద బందోబస్తు పరిశీలించిన అదనపు ఎస్పీ మహేందర్

**మెదక్, మార్చి 20 (ప్రజా తీర్పు ):**

రంజాన్ పండుగను పురస్కరించుకుని నవాబ్ పేట్‌లోని ఈద్గా వద్ద ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లను అదనపు ఎస్పీ మహేందర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఈద్గా పరిసరాల్లో భద్రతా చర్యలు, పార్కింగ్ ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు సూచనలు ఇచ్చారు. జిల్లా కేంద్ర పరిధిలోని మసీదుల వద్ద పటిష్ట భద్రత కల్పించినట్లు తెలిపారు. ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. ప్రధాన రహదారులు, చౌరస్తాల్లో ప్రత్యేక పోలీసు పికెట్స్ ఏర్పాటు చేసి, రద్దీ ప్రాంతాల్లో అదనపు సిబ్బందిని మోహరించినట్లు వివరించారు. పండుగ రోజుల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతర పెట్రోలింగ్ కొనసాగిస్తామని పేర్కొన్నారు.ప్రజలు సోదరభావంతో, పరస్పర గౌరవంతో పండుగను శాంతియుతంగా జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ప్రసన్న కుమార్, టౌన్ ఇన్స్పెక్టర్ మహేష్, సిబ్బంది పాల్గొన్నారు.



## యూరియా,గ్యాస్ కొరత సృష్టిస్తే చర్యలు తప్పవు-జిల్లా అదనపు కలెక్టర్ నగేష్


**పాపన్నపేట /మెదక్, మార్చి 20: (ప్రజా తీర్పు ):**

యూరియా, గ్యాస్ కొరత సృష్టిస్తే చర్యలు తప్పవని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు.శుక్రవారం పాపన్నపేట మండల కేంద్రంలోనీ రైతు అగ్రో సెంటర్ ను , ప్యాక్స్ యూరియా స్టాక్ వివరాలను,గ్యాస్ గోదామును పరిశీలించారు.ఎరువులు మందులు రికార్డులను, గ్యాస్ బుకింగ్ రికార్డును పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. జిల్లాలో ఎలాంటి ఎరువులు, మందులు, గ్యాస్ కొరత లేదని స్పష్టం చేశారు.గ్యాస్ గాని, ఎరువులు మందుల గురించి కృత్రిమ కొరత సృష్టిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రైతులకు, వినియోగదారులకు ఇలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సర్కార్ ఆరు గ్యారెంటీలు పెద్ద మోసం

- వెయ్యి రోజులు కావస్తున్నా ఏ ఒక్క గ్యారెంటీ సక్రమంగా అమలు కాలే
- బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి

**(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) మార్చ్ 20 )**



అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి అడ్డగోలు హామీలు ఇచ్చిందని, ముఖ్యంగా ఆరు గ్యారంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని ప్రజానీకాన్ని నమ్మించి మోసం చేసిందని , రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు కావస్తున్న ఏ ఒక్క గ్యారెంటీని సక్రమంగా అమలు చేయలేకపోయిందని , కాంగ్రెస్ సర్కార్ ఆరు గ్యారెంటీలు పెద్ద బోగస్ అని బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ఘాటుగా విమర్శించారు. ఆరు గ్యారంటీలు, కాంగ్రెస్ హామీల వైఫల్యాన్ని ఎండగడుతూ బిజెపి రాష్ట్ర శాఖ నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చిన నేపథ్యంలో జిల్లాశాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట శుక్రవారం నిరసన కార్యక్రమం చేపట్టి, అడిషనల్ కలెక్టర్కు కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ 100 రోజుల్లో ఆరూ గ్యారంటీలు అమలు చేసి చూపిస్తామని మాయ మాటలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. నేడు ఆ పార్టీ అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు గడిచినా ఇచ్చినా వాగ్దానాన్ని నిలుపుకోలేని దౌర్భాగ్య పరిస్థితిల్లో ఉన్నందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిగ్గుపడాలన్నారు. ముఖ్యంగా మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఒక ఫ్రీ బస్సును కల్పించి మహిళలకు ప్రతి నెల రూ. 2500 , రూ. 500 కే గ్యాస్ సిలిండర్ ను ఎగ్గొట్టిందన్నారు.' రైతు భరోసా"కు భరోసా లేకుండా పోయిందన్నారు. రైతు భరోసా అందించడానికి అనేక కొర్రీలు పెడుతూ రైతాంగాన్ని తీవ్రంగా మోసం చేసిందన్నారు. రైతు కూలీల రైతు భరోసా కు మంగళం పాడిందన్నారు. ప్రధానంగా ఎన్నికల సందర్భంగా మ్యానిఫెస్టోలోరూ.15 వేల రైతు భరోసా అందిస్తామని ప్రకటించి రూ.12 వేలకు కుదింపు చేసి రైతాంగాన్ని తీవ్రంగా మోసం చేసిందన్నారు.యువ వికాస పథకాన్ని గాలికి వదిలేసిందన్నారు.5 లక్షల విద్యా భరోసా కార్డు ఇంటర్నేషనల్ స్కూల్స్ ల ఏర్పాటు పత్తా లేకుండా పోయిందన్నారు. చేయూత " పథకానికి కాంగ్రెస్ సర్కార్ చేయించిందని, పెన్షన్లను పెంచుతామని పెన్షన్ దారులను తీవ్రంగా మోసం చేసిందన్నారు. రూ. 4000 పెన్షన్ ఇవ్వడానికి హస్తం పార్టీకి చేతులు రావడం లేదని ఆయన ఘాటుగా విమర్శించారు. ఇందిరమ్మ ఇండ్లు, ఇడ్ల స్థలం ఉన్నవారికి 5 లక్షల ఆర్థిక సాయం, తెలంగాణ ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం లను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అటకెక్కిచ్చిందన్నారు. గృహజ్యోతి పథకం కింద అర్హులైన వారికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించే స్కీంను తూతూ మంత్రంగా అమలు చేసి చేతులు దులుపుకుందని ఆయన మండిపడ్డారు. ఆరూగ్యారంటీలను అమలు చేయలేని కాంగ్రెస్ సర్కార్ పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైందని తెలిపారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలు 6 గ్యారంటీలను అమలు చేయడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తక్షణం చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. 6 గ్యారంటీల పై కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే , బిజెపి చూస్తూ ఊరుకోదని ఆయన హెచ్చరించారు. ఆరూ గ్యారెంటీల కోసం బిజెపి ప్రజానీకానికి అండగా ఉంటుందని, కాంగ్రెస్ సర్కార్ మెడలు వంచైనా సరే 6గ్యారంటీలను పూర్తిస్థాయిలో అమలు చేసేదాకా విడిచి పెట్టే ప్రసక్తి లేదని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధులు సంగప్ప , వై. సునీల్ రావు , రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగుగ్గిలపు రమేష్,ఈ నాగేశ్వర్ రెడ్డి వసాల రమేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ జిల్లా ఉపాధ్యక్షులు సాయిని మల్లేశం కల్లెం వాసుదేవరెడ్డి రంగు భాస్కరాచారి చొప్పరి జయశ్రీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సోమిడి వేణు ఎస్సీ మోర్చాజిల్లా అధ్యక్షుడు బండ రమణ రెడ్డి - జిల్లా ఎలక్షన్ సెల్ కన్వీనర్ కార్పొరేటర్లు వొంటెల సత్యనారాయణ రెడ్డి భూపతి రవీందర్ మ్యాకాల వెంకటేష్ మాసం గణేష్ ఏన్నం ప్రకాశ్ కరీంనగర్ జోన్ మండల బాధ్యులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

